AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 165 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 24-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




భారత్ కీలక నిర్ణయం... చైనా పౌరులకు మళ్లీ పర్యాటక వీసాలు జారీ




ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

## చంద్రబాబు సృష్టించిన

# బేతాళకథలే లిక్కర్ స్కాం

### వైఎస్ జగన్ లక్ష్యంగా మిథున్‌రెడ్డి అరెస్ట్

వైఎస్సార్‌సీపీపై ఉన్న కక్ష సాధింపుల కోసం సీఎం చంద్రబాబు సృష్టించిన బేతాళ కథలే లిక్కర్ స్కాం కేసులని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ మండిపడ్డారు.

చట్టాలను అమలు చేయడానికి బదులు రాజకీయ ప్రాపకం కోసం అంగలారుస్తున్న కొందరు పోలీస్ అధికారులే ఇటువంటి దిగజారుడు కుట్రలకు వంతపాడుతూ అక్రమ అరెస్టులు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీపై ఉన్న కక్ష సాధింపుల కోసం సీఎం చంద్రబాబు సృష్టించిన బేతాళ కథలే లిక్కర్ స్కాం కేసులని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ మండిపడ్డారు. మిగతా 2లో

### ఆరోగ్యం బాగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా



ధన్‌ఖడ్ ఆరోగ్యం బాగుండాలి

ఉపరాష్ట్రపతి పదవికి జగ్దీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

74 ఏళ్ల ధన్‌ఖడ్ అనారోగ్య సమస్యల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి పదవికి జగ్దీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ అనారోగ్య సమస్యల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పర్యవసానం వెనుక రాజకీయ కారణాలు మిగతా 2లో

## పేదరికం లేని సమాజమే

# కోసమే పీ4 విధానం

### పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల

ఏపీలో పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం

మంత్రి నాదెండ్ల అధ్యక్షతన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం

త్వరలో పీ4 వెబ్ సైట్ ప్రారంభం

ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.



ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని మిగతా 2లో

### ఎమ్మెల్యే రాజాసింగ్ అందుకే రాజీనామా చేశాడు



- బండి సంజయ్, ఈటల వివాదంపై ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్
- కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.
- కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు..

ఢిల్లీ: కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వివాదంపై మిగతా 2లో

డేటా ప్రైవసీ చట్టం వల్లే మేము కుల గణన లెక్కలు బయటపెట్టడం లేదు.

చరిత్రాత్మక బీసీ కులగణన చేశామని.. దీని ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీ బిల్లులు అసెంబ్లీలో ఆమోదించాము..

కేంద్రం ఆమోదించకుండా ఆలస్యం చేస్తోందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

కేంద్రం మెడలు వంచి బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటూ తేల్చి చెప్పారు

తెలంగాణ కుల గణన దేశానికి ఒక రోల్ మోడల్.. ఒక దిక్సూచి. రిజర్వేషన్లపై బీజేపీది వితండ వాదం.

బీజేపీకి ఒక రాజ్యాంగం, కాంగ్రెస్ ఒక రాజ్యాంగం దేశంలో లేదు.

గుజరాత్, మహారాష్ట్ర, యూపీలలో ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు.

## 200 కోట్ల జీరో టికెట్ల

# మైలురాయి అభినందనీయం

### కేంద్రం మెడలు వంచుతాం: సీఎం రేవంత్

### 'ఎక్స్'వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి హర్షం

### శాసనసభలో వివరాలు అడిగితే ఇస్తాం"

హైదరాబాద్: చరిత్రాత్మక బీసీ కులగణన చేశామని.. దీని ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీ బిల్లులు అసెంబ్లీలో ఆమోదించాము.. అయితే, కేంద్రం ఆమోదించకుండా ఆలస్యం చేస్తోందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..

మిగతా 2లో




### మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి




- మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని, ఆర్థికాభివృద్ధి ని సాధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.
- సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండలం తాడ్ దాన్ పల్లి వద్దనున్న ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.

మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని, ఆర్థికాభివృద్ధి ని మిగతా 2లో

### జెలెన్‌స్కీకి వ్యతిరేకంగా భారీ ఆందోళనలు

అవినీతి నిరోధక సంస్థలను బలహీనపర్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది.




అవినీతి నిరోధక సంస్థలను బలహీనపర్చేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఫలితంగా ఆ దేశ రాజధాని కీవ్‌లో భారీ ఆందోళనలు మిగతా 2లో

### భారత్-పాక్ ఘర్షణలో ఐదు యుద్ధ విమానాలు ధ్వంసం.

కూలిపోయిన విమానాలు ఏ దేశానివో వెల్లడించని ట్రంప్


భారత్‌కు చెందిన ఆరు విమానాలు కూల్చేశామన్న పాకిస్థాన్



భారత్-పాకిస్థాన్ మధ్య గత మేలో జరిగిన సైనిక సంఘర్షణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఐదు ఫైటర్ జెట్లు కూల్చివేయబడ్డాయి' అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు భారత రాజకీయాల్లో మిగతా 2లో

### ట్రామ్ లో సామాన్యుడిలా ప్రయాణించిన దుబాయ్ పాలకుడు

దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ మరోసారి అక్కడి ప్రజలను సర్ ప్రైజ్ చేశారు.



దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ మరోసారి అక్కడి ప్రజలను సర్ ప్రైజ్ చేశారు. సామాన్యుడిలా జనంలో కలిసిపోయి ట్రామ్ లో ప్రయాణించారు. మిగతా 2లో

### ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు



- పెదన మున్సిపాలిటీలో డ్రెయిన్ల నిర్మాణానికి రూ.2కోట్లు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనుల పూర్తికి రూ.25లక్షలు విడుదల చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు మిగతా 2లో

నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

యూఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటామన్న లోకేశ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.'

"మా పవన్ అన్న సినిమా విడుదల సందర్భంగా చిత్ర నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నాను.

పవనన్న, ఆయన సినిమాలు, స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం.

పవర్ స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని లోకేశ్ తెలిపారు.

డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఏఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు.

## పవనన్న స్వాగ్

# నాకు చాలా ఇష్టం

### మా దేశంలో పర్యటించండి...

### విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ సదస్సు

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు."మా పవన్ అన్న సినిమా విడుదల సందర్భంగా చిత్ర నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నాను. మిగతా 2లో



### ఎవరడిగారని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు?



- కూటమి ప్రభుత్వం ప్రజలపై రూ.15వేల కోట్ల విద్యుత్ భారం మోపిందన్న సీపీఐ రామకృష్ణ
- ఆదానీతో సెకీ ద్వారా చేసుకున్న ఒప్పందాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలన్న రామకృష్ణ
- వైసీపీ ప్రభుత్వం కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం డబుల్ అప్పులు చేస్తుందన్న రామకృష్ణ మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 24-07-2025

## జెలెన్‌స్కీకి వ్యతిరేకంగా భారీ ఆందోళనలు

మొదలయ్యాయి.ఇటీవల అధ్యక్షుడు దేశంలోని యాంటీ కరెప్షన్ బ్యూరోను బలహీన పర్చే ఓ బిల్లుపై సంతకాలు చేయడంతో అంతర్జాతీయంగా తీవ్రస్థాయిలో విమర్శలు చెలరేగాయి.ఉక్రెయిన్‌లోని నేషనల్ యాంటీ కరెప్షన్ బ్యూరో (నాబు), స్పెషలైజ్డ్ యాంటీ కరెప్షన్ ప్రాసిక్యూషన్ ఆఫీస్ (సోపా)ను ప్రాసిక్యూటర్ జనరల్ అధీనంలోకి తీసుకొచ్చారు. దీనిని సమర్థించుకొంటూ జెలెన్‌స్కీ మాట్లాడారు. వీటిల్లో రష్యా ప్రభావాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అవినీతి నిరోధక వ్యవస్థల పనితీరు నాసిరకంగా ఉందని చెప్పారు. "చట్టాన్ని ఉల్లంఘించిన వారికి శిక్ష తప్పదన్న విషయాన్ని ప్రాసిక్యూటర్ జనరల్ నిర్ధారిస్తారు" అని వ్యాఖ్యానించారు.ఈ బిల్లు పాస్ అయ్యాక వేల మంది ప్రజలు కీవ్ రోడ్ల పైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. 2022లో రష్యా ఆక్రమణ చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి ఈ స్థాయిలో కీవ్‌లో నిరసనలు జరిగాయి.

## భారత్-పాక్ ఘర్షణలో ఐదు యుద్ధ విమానాలు ధ్వంసం.

దుమారం రేపాయి. ఈ సంఘర్షణలో అమెరికా మధ్యవర్తిత్వం ద్వారానే శాంతి స్థాపన జరిగిందన్న ట్రంప్ వాదనను భారత్ ఖండిస్తూ వస్తోంది. తమ 'ఆపరేషన్ సిందూర్' సమయంలో రెండు దేశాల సైనిక అధికారుల మధ్య నేరుగా జరిగిన చర్చల ఫలితంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ స్పష్టం చేసింది. అయితే, ట్రంప్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిపై దేశానికి స్పష్టత ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేసింది.

## ట్రామ్ లో సామాన్యుడిలా ప్రయాణించిన దుబాయ్ పాలకుడు

దీనికి సంబంధించిన వీడియోను దుబాయ్ రోడ్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ (ఆర్ టీఏ) సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇన్ స్టా, టిక్ టాక్ లలో ఈ వీడియో ప్రస్తుతం వైరల్ గా మారింది. షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ వెంట కొంతమంది భద్రతా సిబ్బంది సివిల్ డ్రెస్సుల్లో కనిపించారు.అయితే, ఈ ప్రయాణంలో రాజు కానీ, ఆయన భద్రతా సిబ్బంది కానీ ఎలాంటి హడావుడి చేయకపోవడం విశేషం. మిగతా ప్రయాణికులలాగే వారంతా ట్రామ్ కోసం స్టేషన్ లో వేచి ఉండడం, ట్రామ్ రాగానే మిగతా వారితో పాటు లోపలికి వెళ్లి ఓ ఖాళీ సీటులో కూర్చోవడం వీడియోలో కనిపించింది. దేశాన్ని పాలించే రాజు తమతో కలిసి ట్రామ్ లో ఎక్కడం చూసి తోటి ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. కొందరు ఈ దృశ్యాన్ని తమ సెల్ ఫోన్లలో బంధించారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ అందుకే రాజీనామా చేశాడు

కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఎంపీ అరవింద్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నారు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు ఎంపీ అరవింద్.అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వైరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు.

## మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి

సాధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండలం తాడ్ దాన్ పల్లి వద్దనున్న ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాల ద్వారా తోడ్పాటు అందిస్తుందని, మహిళలు తమ కలలను సాకారం చేసుకోవాలని ఆయన సూచించారు.మహిళా శక్తిని గుర్తించడమే లక్ష్యంగా ఈ విజయోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మహిళ స్వయం సహాయక సంఘం ద్వారా రాష్టంలోనే మొట్టమొదటి పెట్రోల్ బంక్ సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఈ పెట్రోల్ బంక్ ద్వారా జిల్లా సమైఖ్య సంఘానికి నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తుందని, ఇందులో మహిళలు మాత్రమే పనిచేయడంతో కొన్ని కుటుంబాలకు జీవనాధారం అయ్యిందన్నారు.

## ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు

మచిలీపట్నం: పెడన మున్సిపాలిటీలో డ్రెయిన్ల నిర్మాణానికి రూ.2కోట్లు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనుల పూర్తికి రూ.25లక్షలు విడుదల చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.పెడనలో సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లిన మంత్రి.. ప్రభుత్వ పథకాలను వివరించారు.ఏడాది ప్రభుత్వ పాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్ళిపోయిందని విమర్శించారు. సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

### ఉచిత బస్సు ద్వారా మహిళలు రూ. 6680 కోట్లు ఆదా చేసుకున్నారు

తెలంగాణ రాష్ట్రంలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.ఆయన ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 2023న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలతో.. మహిళలను 6680 కోట్లు ఆదా చేసుకున్నారని భట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని, మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ ఆర్టీసీ అని భట్టి గుర్తు చేశారు. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలు అయిన రూ. 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని, భవిష్యత్తులో మహిళల చార్జీలను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

## ఎవరడిగారని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు?

స్మార్ట్ మీటర్లను ఎవరి అనుమతితో బిగిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీపీఐ కడప జిల్లా 25వ మహాసభలు బద్వేలు పట్టణంలో నిన్న ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, లోకేశ్ లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. అంతేకాకుండా ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని కూడా పిలుపునిచ్చారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలపై రూ.15,480 కోట్ల విద్యుత్ భారం మోపారని విమర్శించారు.

## భారత్ కీలక నిర్ణయం...
## చైనా పౌరులకు మళ్లీ పర్యాటక వీసాలు జారీ

గాల్వన్ వద్ద 2020లో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత చైనా పౌరులకు పర్యాటక వీసాలను భారత్ నిలిపివేయడం తెలిసిందే. అయితే, గత కొంతకాలంగా చైనా వైఖరిలో మార్పు వచ్చింది. భారత్-చైనా మధ్య పలు చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనా పర్యాటకులకు తిరిగి వీసాలు మంజూరు చేయాలని భారత్ నిర్ణయించింది. ఈ నిర్ణయం జూలై 24 నుంచి అమలులోకి వస్తుందని చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా దెబ్బతిన్న సంబంధాలను మెరుగుపరచడం దీని లక్ష్యం.గాల్వాన్ ఘర్షణల తర్వాత భారత్ చైనా పెట్టుబడులు, యాప్‌లపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఏర్పడిన దౌత్యపరమైన స్తంభన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. 2022లో భారతీయ విద్యార్థులకు, వ్యాపార యాత్రికులకు చైనా వీసాలను తిరిగి ప్రారంభించినప్పటికీ, భారత్ మాత్రం చైనా పౌరులకు పర్యాటక వీసాల జారీని ఇప్పటివరకు నిలిపి ఉంచింది.తాజాగా, భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని చైనా స్వాగతించింది.

### ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది.అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

# 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి అభినందనీయం

కేంద్రం మెడలు వంచి బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటూ తేల్చి చెప్పారు.తెలంగాణ కుల గణన దేశానికి ఒక రోల్ మోడల్.. ఒక దిక్సూచి. రిజర్వేషన్లపై బీజేపీది వితండ వాదం. బీజేపీకి ఒక రాజ్యాంగం, కాంగ్రెస్ ఒక రాజ్యాంగం దేశంలో లేదు. గుజరాత్, మహారాష్ట్ర, యూపీలలో ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ఈ ప్రయత్నం చేస్తోంది. డేటా ప్రైవసీ చట్టం వల్లే మేము కుల గణన లెక్కలు బయటపెట్టడం లేదు. తెలంగాణలో 3.9 శాతం మంది తమకు కులం లేదని డిక్లేర్ చేశారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికని మంత్రివర్గంలో చర్చించి శాసనసభలో పెడతాం. శాసనసభలో వివరాలు అడిగితే ఇస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.మహిళల ఉచిత ప్రయాణ పథకం 18 నెలల కాలంలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి ని చేరుకోవటం సంతోషంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా జారీ చేసిన జీరో టికెట్ల సంఖ్య బుధవారంతో 200 కోట్లకు చేరు కుంటున్న నేపథ్యంలో అన్ని డిపోల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్లలో ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మహిళా ప్రయాణికుల అనుభవాలను వెల్లడించటంతోపాటు పలు రంగాల మహిళా ప్రయాణికులకు బహుమతులు అందించి సత్కరించనున్నారు. ఈమేరకు సీఎం 'ఎక్స్'వేదికగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహిళలకు రూ.6,700 కోట్లు ఆదా: ఉచిత ప్రయాణ పథకంలో 200 కోట్ల జీరో టికెట్లు జారీ అయ్యాయని, వాటి ద్వారా మహిళలు రూ.6,700 కోట్లు ఆదా చేసుకున్నారని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వీటికి సంబంధించిన మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయింబర్స్ చేస్తోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రభుత్వ పెద్దలూ, ప్రభుత్వాలను నడిపే రాజకీయ పార్టీలూ ఒక నిర్ణయం తీసుకున్నాయంటే దాని వెనుక ఏదో మతలబు ఉంటుంది అనే అనుమానం వ్యక్తం చేయ వలసిన పరిస్థితుల్లో మనం ఉన్నాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పంచాయితీ ఎన్నికల్లో 42 శాతం సీట్లు కేటాయించే ఆర్డినెన్స్‌ను జారీ చేయడాన్ని అందుకే అనుమానించాల్సి వస్తోంది. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లపై ఇప్పటి దాకా మౌనం పాటించిన ప్రభుత్వం హఠాత్తుగా పంచాయితీ ఎన్ని కలకు ముందు, ఆర్డినెన్స్ జారీ చేయడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.అసలు ఇది రాజ్యాంగ విరుద్ధమనే విషయాన్ని ముందు ప్రజలు తెలుసుకోవాలి. ఈ ఆర్డినెన్స్ జారీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రయత్నిస్తున్నదని అర్థం చేసుకోవాలా? కావాలనే రాజకీయ చాణక్యంతో చేసిన వ్యూహ రచనా? సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్ల కోటా 50% మించి ఉండరాదనే పరిమితీ, పలు రాజ్యాంగ నిబంధనలు ఇటువంటి ఆర్డినెన్స్‌ల జారీ సరికాదనీ సూచిస్తున్నా ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నట్లు?

ప్రజలు అమాయకులని ప్రభుత్వం భావిస్తున్నదా?

కె. కృష్ణమూర్తి అండ్ అదర్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ఇండియా అండ్ అనదర్ (2010) తీర్పులో ట్రిపుల్ టెస్ట్ ప్రిన్సి పుల్ చెప్పిన సుప్రీంకోర్టు... వికాస్ కిశన్‌రావు గవాలి వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం (2021) కేసులో ముఖ్యమైన ప్రమాణా లను నిర్దేశించింది. ట్రిపుల్ టెస్ట్ ప్రిన్సిపుల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజ ర్వేషన్‌కు సంబంధించినది. మరీ ముఖ్యంగా ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) రిజర్వేషన్‌కు సంబంధించినది. ఇందులో మూడు అంశాలు ఉన్నాయి. ఒక నిర్ధారిత స్థానిక సంస్థ పరిధిలో ఉన్న ఓబీసీల వెనుకబాటు తనాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయడానికి ఒక కమిషన్‌ను నియమించాలి. కమిషన్ రికమండేషన్లను పరిగణనలోకి తీసుకుని అవసరమైన రిజర్వేషన్ నిష్పత్తిని నిర్ణయించడం రెండోది. రిజర్వేషన్ల మొత్తం పరిమితి 50 శాతానికి మించకుండా చూడటం మూడోది. అయితే అత్యవసర పరిస్థితులలో మాత్రమే, స్పష్టమైన ఆధారాలు,సంఖ్యా పరమైన డేటా ఉంటే మినహాయింపు ఇవ్వవచ్చు.తెలంగాణ ప్రభుత్వం 2024లో నిర్వహించిన కులగణనలో బీసీ జనాభా 56% అని తెలిపినా, అధ్యయన నివేదికను గోప్యంగా ఉంచడం అను మానాలకు కారణమైంది. రెండు ముఖ్యమైన బిల్లులు (విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లు) రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. వాటిని రాష్ట్రపతికి ఆమోదం కోసం పంపించారు కూడా. కానీ రాష్ట్రపతి ఏం చేస్తారో చెప్పలేం.ఎందుకంటే తమిళనాడు చట్టాలు చేసిన బిల్లులను, ఆర్డినెన్సు లను ధర్మాసనాలు విని, నిర్ణయించి ఈ విధంగా వేధించకండి అని స్పష్టం చేశాయి. అయినా రాష్ట్రపతికి సలహా కోసం మళ్లీ సుప్రీంకోర్టు పెద్దలకు పంపించడం మరో చాణక్యమే.మధ్యాహ్నం 3 గంటలకు శాసనసభను ప్రొరోగ్ చేసి, సాయంత్రం గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపించడం అనేది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసే ప్రయత్నంగా చూడాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 213(1)(ఏ) ప్రకారం, రాష్ట్రపతి అనుమతి అవస రమైన అంశంపై గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయలేరు. కాబట్టి, ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశాలు బోలెడు.ఇంద్రా సహానీ కేసు (1992)లో సుప్రీంకోర్టు 50% రిజ ర్వేషన్ పరిమితి విధించింది. ఇదే చరిత్రలో మండల్ కమిషన్ కేసుగా ప్రసిద్ధం. కృష్ణమూర్తి, గవాలి కేసుల్లో ఇదే నియమాన్ని పునరుద్ఘాటించింది. మరాఠా రిజర్వేషన్ కేసు (2021)లో కోర్టు ఇలా చెప్పింది: '50 శాతానికి మించటం అనేది నియమం కాదు. అతీ తమైన పరిస్థితుల్లో మాత్రమే మినహాయింపు.' దీన్ని ముఖ్యమంత్రి, మంత్రులు, రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలి.తెలంగాణ ప్రభుత్వం డేటా గోప్యంగా ఉంచడం, అత్య వసర పరిస్థితి ఆధారాలు చూపకపోవడం వల్ల ఈ నిర్ణయం న్యాయపరంగా బలహీనం అయిపోతున్నది. ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకోవడానికి రానున్న పంచాయితీ ఎన్నికలు కారణం కావచ్చు. బీసీ ఓటుబ్యాంక్‌ను ఆకట్టుకోవడానికి ఇదొక ఎత్తుగడై ఉంటుందనే అను మానం.

# పవనన్న స్వాగ్ నాకు చాలా ఇష్టం

పవనన్న, ఆయన సినిమాలు, స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని లోకేశ్ తెలిపారు.డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఏఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఏఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి




అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఏఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు.ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు.విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఏఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఏఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఏఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు.

# చంద్రబాబు సృష్టించిన బేతాళకథలే లిక్కర్ స్కాం

తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చట్టాలను అమలు చేయడానికి బదులు రాజకీయ ప్రాపకం కోసం అంగలారుస్తున్న కొందరు పోలీస్ అధికారులే ఇటుంటి దిగజారుడు కుట్రలకు వంతపాడుతూ అక్రమ అరెస్టులు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ముమ్మాటికీ అక్రమ అరెస్టేనని అందరికీ తెలుసునని అన్నారు. గీతదాటిన కొందరు పోలీస్ అధికారులు తమ ఆత్మగౌరవాన్ని చంద్రబాబుకు తాకట్టుపెట్టి, మొత్తం పోలీస్ వ్యవస్థకే మచ్చ తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులను గమనిస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద కేసులు పెట్టడం, నోటీసులు ఇవ్వడం, రిమాండ్‌లకు పంపడం, అరెస్టులు చేయడం, కండిషన్ బెయిళ్లు, వారెంట్లు, సమన్లతో నిత్యం వేధింపులకు గురిచేస్తున్నారని మాధవ్ మండిపడ్డారు."ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని బయటకు రాకుండా చేయడానికి చేయని ప్రయత్నం లేదు. నిబంధనల ప్రకారం జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాల్సి ఉన్నా ఉద్దేశపూర్వకంగానే రక్షణ కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఈ కారణంగానే వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో ప్రమాదం జరిగి సింగయ్య మరణించారు. ప్రమాదవశాత్తు జరిగిన మరణాన్ని సీరియస్ నేరం కింద కేసు నమోదు చేయడం చూస్తుంటే కొంతమంది పోలీసులు ఎంత దారుణంగా దిగజారి వ్యవహరిస్తున్నారో అర్థమవుతోంది. కొంతమంది పోలీసులు కూటమి ప్రభుత్వానికి సాగిల పడుతున్నారు.వైఎస్ జగన్‌ని ఎలాగైనా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ హయాంలో జరగని లిక్కర్ స్కాంను జరిగినట్టు సృష్టించి ఆయనకు సన్నిహితంగా ఉండేవారిని అక్రమంగా అరెస్టులు చేశారు. మా నాయకులు వైయస్ జగన్‌ని ఇబ్బంది పెడితే వైయస్సార్సీపీని లేకుండా చేయొచ్చన్న లక్ష్యంతో ముఖ్య నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇందులో భాగంగానే మా పార్టీ ఎంపీ మిథున్ రెడ్డిని జైలుకు పంపారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేక, వారు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్న కారణంతో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.వైఎస్ జగన్‌తో పాటు వైఎస్సార్‌సీపీ నాయకుల మీద వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో జరిగిన లిక్కర్ స్కాంను ఆధారాలతో సహా బయటకు తీసి ఆయన మీద కేసు నమోదు చేయడాన్ని చంద్రబాబు ఓర్వలేకపోతున్నారు. అందుకే వైఎస్సార్‌సీపీ మీద కక్ష కట్టి వైఎస్సార్‌సీపీ హయాంలో జరగని లిక్కర్ కుంభకోణాన్ని జరిగినట్టు తప్పుడు కథనాలు రాసి, భయపెట్టి తీసుకున్న వాంగ్మూలాలతో అక్రమ అరెస్టులు చేస్తున్నారు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి కారణంగా గోదావరి పుష్కరాల్లో 29 మంది అమాయక భక్తులు చనిపోయారు. చంద్రబాబు పాల్గొన్న కందుకూరు, గుంటూరు టీడీపీ కార్యక్రమాల్లో తొక్కిసలాట జరిగి మరో 10 మంది చనిపోయారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం వచ్చి తిరుపతిలో ఆరుగురు, సింహాచలంలో ఏడుగురు చనిపోయారు. తెలంగాణలో ఓటుకు కోట్లు ఇస్తూ అడ్డంగా దొరికిపోయిన కేసులో చంద్రబాబు మీద ఏసీబీ కేసు రిజిస్టర్ చేసింది. అది ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది.ఇవి కాకుండా లిక్కర్ స్కాం, రింగ్‌రోడ్ అలైన్ మెంట్ స్కాం, అసైన్డ్ ల్యాండ్ స్కాం, ఏపీ ఫైబర్ నెట్ స్కాం, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాల్లో చంద్రబాబు నిందితుడిగా ఉన్నాడు.

# పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం

రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో **www.zeropovertyp4.ap.gov.in%** వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

ఎన్నారైలు, తెనాలి వాసుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

2047 విజన్... 2029 నాటికి 50 లక్షల కుటుంబాలకు మద్దతు

కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

తెనాలి నియోజకవర్గంలో పీ4 అమలు

తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు.త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.ఎన్నికలు దీ=ాకు ప్రీ ఫైనల్స్ అని కామెంట్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. తులం బంగారం, ఆడబిడ్డలకు స్కూటీలు నీటి మూటలుగానే మారాయని అన్నారు.రాష్ట్రంలో మెజారిటీ రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ కాలేదని, దీంతో వారు అష్టకష్టాలు పడుతున్నారని ఆరోపించారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలంటే స్థానిక ఎన్నికలే అత్యంత కీలకమని అన్నారు. ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి లోకల్ ఎలక్షన్లలో ప్రజలు కర్రకాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని..కానీ మంత్రులు తామేదో ఘనకార్యం

# ఆరోగ్యం బాగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా

ఉన్నాయంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.మరోవైపు.. ధన్‌ఖడ్ రాజీనామాపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. జగదీప్ ధన్‌ఖడ్ మన దేశానికి వివిధ పదవుల్లో సేవలందించే అరుదైన అవకాశాలు పొందారు. ముఖ్యంగా భారత ఉపరాష్ట్రపతి హోదాలో. ఆయన ఆరోగ్యం బాగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని మోదీ ట్వీట్ చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు న ప్రారంభమైన సంగతి తెలిసిందే. తొలిరోజు సమావేశాల్లో భాగంగా.. రాజ్యసభ చైర్మన్ హోదాలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ హుషారుగానే హాజరయ్యారు. పలువురు నేతలతో సాయంత్రం దాకా తన అధికారిక కార్యాలయంలో సమావేశం కూడా అయ్యారు. అయితే రాత్రి సమయంలో.. అదీ అనూహ్యంగా రాజీనామా ప్రకటన చేశారు. కాంగ్రెస్, బీజేపీలలో వివిధ పదవులు, బాధ్యలతో సుదీర్ఘ రాజకీయానుభవం సంపాదించుకున్న వ్యక్తి. పైగా ఓ రాష్ట్రానికి గవర్నర్‌గా పని చేసిన వ్యక్తి. అనూహ్యంగా తెర మీదకు తెచ్చి.. 'రైతుబిడ్డ'గా ప్రమోట్ చేస్తూ మరీ ఉపరాష్ట్రపతి రేసులో నిలబెట్టి గెలిపించుకుంది ఎన్డీయే కూటమి. అలాంటిది బలవంతంగా ఆయన్ని పదవి నుంచి దించేశారా? లేకుంటే నిజంగానే ఆయన అనారోగ్య కారణాలతో రాజీనామా చేశారా?.. ఇతర కారణాలు ఉన్నాయా?.. దేశంలో ఇప్పుడు జగ?దీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ రచ్చ నడుస్తోంది. అకస్మాత్తుగా ఆయన ఉపరాష్ట్రపతి పదవికి ఎందుకు రాజీనామా చేశారు? అనే ప్రశ్న తలెత్తింది. లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో నవ్వుతూ కనిపించిన ఆయన.. గంటల వ్యవధిలోనే ఎందుకు రాజీనామా ప్రకటించారు?.. దానికి అంతే వేగంగా ఆమోద ముద్ర ఎందుకు, ఎలా పడింది?. పైగా ఎలాంటి వీడ్కోలు లేకుండానే(కనీసం ఫేర్‌వెల్ స్పీచ్ కూడా లేకుండా) ఆయన్ని సాగనంపడం.. పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందుకు గత ఆరు నెలల పరిణామాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు.ధన్‌ఖడ్(74)కు ఈ ఏడాది మార్చిలో ఛాతీ సంబంధమైన సమస్యలు రావడంతో ఎయిమ్స్‌లో చేరి చికిత్స తీసుకున్నారు. ఈ నెల 17వ తేదీన ఓ గార్డెన్ విజిటింగ్‌కు వెళ్లిన ఆయన హఠాత్తుగా కుప్పకూలి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ సమయంలో ఆయన సతీమణితో పాటు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అక్కడే ఉన్నారు. దీంతో వైద్యుల సూచన మేరకే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని లేఖలో ధన్‌ఖడ్ తెలిపారు అయితే.. "రాజీనామా వెనుక లోతైన కారణాలే ఉన్నాయి, ఆయన ఎందుకు రాజీనామా చేశారో ఆయనకే తెలుసు.." అంటూ కాంగ్రెస్ అగ్రనేతలు స్పందించడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా జరిగిన బీఏసీ సమావేశానికి బీజేపీ కీలక నేతలు జేపీ నడ్డా, కిరెన్ రిజిజ్జు గైర్హాజరు కావడం, ఆ సమావేశంలో ఈ అంశంపై ధన్‌ఖడ్ సీరియస్ అయ్యారని, ఆ తర్వాతే ఏదో జరిగిందని కాంగ్రెస్ వాదన. కానీ, జేపీ నడ్డా మాత్రం ముందస్తు సమాచారం ఇచ్చామని, కాంగ్రెస్ అనవసర రాజకీయం చేస్తోందని మండిపడుతున్నారు. ఆయన(ధన్‌ఖడ్) వ్యక్తిగత నిర్ణయానికి గౌరవం ఇవ్వాలని బీజేపీ నేత ఒకరు కూడా వ్యాఖ్యానించారు. అయితే.. ధన్‌ఖడ్ పక్షపాత ధోరణితో.. ఏకపక్షంగా సభను(రాజ్యసభ) నడుపుతున్నారంటూ ఆయన్ని అభిశంసించేందుకు ప్రతిపక్ష ఎంపీలు గతేడాది డిసెంబర్‌లో నోటీసులు ఇచ్చారు(ఆ నోటీసు తిరస్కరణకు గురైంది).

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** మెదక్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం మెదక్ ఆర్టీసీ. ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 09 డిసెంబర్ 2023 నుండి మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల సార్లు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2.72 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 81.04 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో మన జిల్లా పరిధిలో కొత్తగా 08 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్టీసీ సంస్థ ద్వారాఅన్ని రోజులు ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు, సిబంధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా





బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డి. యం సురేఖ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్స్ వీరబాబు , సుగుణాకర్ విద్యార్థినీ విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పట్టణ సమస్యలపై వినతి




**బెల్లంపల్లి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కు పట్టణ పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ..పట్టణంలోని 34వార్డులల్లో కలుషిత మురికి నీరు కలిసిన నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్నారు.అట్టి నీటినీ ప్రజలు వాడడం ద్వారా ప్రజల ఆరోగ్యం చెడిపోయి వ్యాధిగ్రస్తులైతున్నరన్నారు. అందువల్ల స్వచ్ఛమైన నీరును పట్టణ ప్రజలకు అందించవలని,ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడగలని పట్టణంలోని అన్ని వార్డులలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున దోమల బెడద నివారణకు దోమల మందును స్ప్రే (పోగింగ్) చేయించలన్నారు.అన్ని వార్డులలో డ్రైనేజీలు క్లీన్ చేయడం లేదు, వెంటనే డ్రైనేజీలు క్లీన్ చేయించలని, సింగరేణి ఏరియా అస్పత్రి నుండి కన్నాల బస్తి పై ఓవర్ వరకు మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరుగుచున్నవి,ఈ అసౌకర్యాన్ని తొలగిస్తూ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టలన్నారు.పైన పేర్కొనబడిన సమస్యల గురించి ఇంతకుముందు ఉన్న అధికారులకు వినతి పత్రము ఇచ్చమన్నారు.దానిమీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు,మరల ఒకసారి మీకు ఈ సమస్యలపై వినతి పత్రము ఇచ్చుచున్నాము.ఇప్పుడైనా స్పందించి పైన సమస్యలు వెంటనే పరిష్కరించలని విశ్వసించుచున్నారు. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో మునిసిపల్ ఆఫీసు ముందు భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనల ను జరుపుతామని తెలియజేయడం జరిగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లం పూర్ణిమ రాష్ట్ర సమితి సభ్యురాలు,చిప్ప నరసయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు,బొల్లం తిలక్ అంబేద్కర్ పట్టణ సహాయ కార్యదర్శి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

## బుకింగ్ ఏడిసి పై కరీంనగర్ విజిలెన్స్ తో విచారణ చేయించాలి

-ప్రైమరీ విచారణ చేయడం వరకే డీ ఎం బాధ్యత

-డిపో మేనేజర్ ఎలా క్లీన్ చిట్ ఇస్తారు..?




పత్రిక ప్రకటన

తేది : 21 : 07 : 2025

శ్రీయుత ఎడిటర్ గారికి ,

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కొన్ని వార్త పత్రికలలో తేది : 06.07.2025 మరియు 07.07.2025 లలో "ఆర్టీసీలో డబ్బులు ఇస్తేనే మంచి డ్యూటీలు", "ఆర్మూర్ ఆర్టీసీలో అడిషనల్ డిపో క్లర్క్ చేతి వాటం" అని శీర్షిక వచ్చిన వార్తలపై సమగ్ర విచారణ చేయగా, ఉద్యోగులు ఎవ్వరు కూడ Booking ADC కి గాని అతని బంధువులకు గాని నగదు రూపంలో లేదా ఫోన్ పే ద్వారా గాని డబ్బులు ఇచ్చినట్లు తెలుపలేదు, మరియు వారి వారి డ్యూటీ లు చార్ట్ ప్రకారం చేసుకుంటున్నట్లు తెలిపినారు.

కావున ఇట్టి వార్త వాస్తవం కాదని తెలియ జేయు చున్నాము .

డిపో మేనేజర్
ఆర్మూర్ డిపో

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్టీసీ డిపో అడిషనల్ క్లర్క్ చేతివాటం, బంధువుల ఫోన్ నెంబర్ కు ఫోన్ పే చేస్తేనే స్పెషల్ డ్యూటీలు, లేదంటే డే అవుట్ డ్యూటీలు అనే కథనం ఈనెల 7న. అఖండ భూమి దినపత్రికలు వచ్చిన కథనానికి ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ తనదైన శైలిలో తనే ప్రైమరీ విచారణ చేసి బుకింగ్ ఏడిసి కి గాని వారి బంధువుల ఫోన్ నెంబర్ కి గాని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ఎవరు డబ్బులు పంపలేదని నిర్ధారించి ఈనెల 21 సోమవారం క్లీన్ చిట్ ఇచ్చినట్లు ప్రెస్ నోట్ ఇవ్వడం ఆశ్చర్యంగాను, విడ్డూరంగాను ఉందని ఆర్మూర్ ఆర్టీసీ కార్మికులు ఆరోపిస్తున్నారు. డిపో మేనేజర్ విచారణ చేస్తే ఫోన్ పే ద్వారా బుకింగ్ ఏడిసి బంధువులకు డబ్బులు పంపినట్లు ఎలా చెబుతారని, విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి, వెల్ఫేర్ బోర్డు బాక్స్ లో వేసిన వారి పేర్లతో బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్స్ తీస్తే రుజువులు బయటపడతాయని, నిప్పు లేనిదే పొగ ఎలా వస్తుందని కార్మికులు అంటున్నారు.

**-డిపో మేనేజర్ కు తెలియదా..?**

ఆర్మూర్ డిపో మేనేజర్ గా రవికుమార్ బదిలీపై రావడానికి ముందు విజిలెన్స్ లో అపూర్వమైన అనుభవం ఉందని, బుకింగ్ ఏడిసి (అడిషనల్ డిపో క్లర్క్) పై విజిలెన్స్ తో విచారణ జరిపించాలనే విషయం తెలియదా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తే బుకింగ్ ఏడిసి దోషి, నిర్దోషి అని వారే క్లీన్ చిట్ ఇస్తారని, ప్రైమరీ విచారణ చేసి డిపో మేనేజర్ ఎలా క్లీన్ చిట్ ఇస్తారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి బుకింగ్ ఎడిసి పై చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ ఆర్టీసీ కార్మికులు కోరుతున్నారు.

## మొక్కల సంరక్షణ , ప్రతి ఒక్కరి బాధ్యత..!

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతిలో మొక్కల సంరక్షణ బాధ్యత అందరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం దేవుని పల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి మొక్కల సంరక్షణ బాధ్యతను అన్ని శాఖల వాళ్ళు స్వీకరించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో సంభాషించారు. వారి సామర్థ్యాలను పరీక్షించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో గుణకారాల కృత్యాలను చేయించారు . ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్, ఇతర విద్యాశాఖ కార్యక్రమాలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫారం లు అందాయా లేదా అన్న విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులను కనుక్కున్నారు. పాఠశాల ప్రాంగణంలో వంటశాలను పరిశీలించి పరిశుభ్ర వాతావరణం లో విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ,మండల విద్యాధికారి ఎల్లయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ వేణుగోపాల్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంగా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉచిత బస్సు ప్రయాణంలో సద్వినియోగం చేసుకోవాలి







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రము లో అమలవుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం లో ప్రయాణించిన 200 కోట్ల మహిళా ప్రయాణికులు, సుమారు 6700 కోట్ల రూపాయలు తేది 23జూలై 2025 నాటికి ఆదా చేసుకున్న సందర్భంలో బుధవారం కామారెడ్డి బస్సు స్టేషన్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిధి గా విచ్చేసి, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, , ఏ ఎస్ పి కుమారీ చైతన్య రెడ్డి. ఆర్డిఓ వీణ ,అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం లొ డి ఎం కరుణ శ్రీ కామారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో డిపో సూపెర్వైసోర్స్, సిబ్బంది , ఈ కార్యక్రమం లో ఉచిత ప్రయాణం చేసే మహిళా ప్రయాణికురాలకు బహుమతుల తో పాటు శాలువా తో సన్మానించారు. స్కూల్ విద్యార్థుల చే ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినారు. వీటి తో పాటు ఆరు స్పెషల్ టూర్ ప్యాకేజీ కర పత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

## ఆందోల్ మామిడి తోటలో పరిశీలించిన సమగ్ర సస్యరక్షణ చర్యలు



**అందోల్ మండల్ ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆందోల్ మండలం రామ్సన్ పల్లి గ్రామంలో బుధవారం మామిడి తోటను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ నిర్మల, డాక్టర్ అరుణ పరిశీలించారు. ఈ మాసంలో మామిడి తోటలో ముఖ్యంగా పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు రైతులకు తెలియజేశారు, ప్రధానంగా ఈ మాసంలో మామిడి తోటలో కొమ్మల కత్తిరింపు చేయాలి. తోటలో ఎక్కడ అయితే బలహీన కొమ్మలు ఎండిన కొమ్మలు ఉన్నట్లు అయితే వాటిని కత్తిరింపు చేయాలి. ప్రవీణ్ కూడా క్రమ పద్ధతిలో చేసుకోవడంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించ అన్నారు.

## నూతన ఎస్ఐగా వేముల చైతన్య కిరణ్ రాయకోట్ పోలీస్ స్టేషన్ కు




**రాయికోడ్ మండల్ ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** అందోల్ నియోజకవర్గం లో రాయి కొడుకు నూతన ఎస్సై వేముల చైతన్య కిరణ్ బుధవారం విధుల్లో చేరారు. ఇదివరకు రాయికోడ్ ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై నారాయణ జేర సంఘం కు ఎస్సైగా బదిలీపై వెళ్ళాడు. అనంతరం ఎస్సై మేముల చైతన్య కిరణ్ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని సూచించారు ఈ మేరకు స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

## సెప్టెంబర్ 30లోగా సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 30 రోజుల్లో వివిధ రిజర్వేషన్లు పూర్తిచేసి 90 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లపై రిజర్వేషన్ ఖరారు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## శీర్షిక ఎందుకనో..?



క్షుద్బాధతో భిక్షాందేహి అని చేయి చాపితే ఛీదరించుకుంటున్నారు దొంగ బాబాలు చేయిచాపి చాపకముందే కోట్లు కుమ్మరిస్తారు తినేందుకు ఏమిలేక ఆకలై అడిగితే అది ముష్టేనట బడా బాబులు అడిగితే అది భక్తేనట కొబ్బరి కాయలు, పూలదండలు అమ్మేవాళ్ళ వద్ద గీచిగీచి బేరాలాడుతుంటారు దేవుడి హుండీలో దక్షిణ పూజ టిక్కెట్ వద్ద బేరసారాలు గుర్తుకురావంటారు విలాసవంతమైన సూపర్ మార్కెట్లో సరకులు కొని మారు మాట్లాడకుండా బిల్లు కట్టుతారు చిన్న చితక కిరాణా కొట్టులో గీచిగీచి బేరంఆడి సరకులు కొని బిల్లు కట్టుతారు ఎందుకనో ఈ వ్యవస్థ మారాలని కోరుకుంటూ రచన ??మంజుల పత్తిపాటి. మాజీ డైరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ . యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218

## "మృతి చెందిన కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం



**అందోల్ మండల్ ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** అందోల్ సంగారెడ్డి జిల్లా:-జోగిపేట పట్టణంలో ముదిరాజ్ సంఘంకు చెందిన మహిళా సోదరిమణి శ్రీమతి"శ్రీ అంత%శీ% జయశ్రీ"నిన్న సాయంత్రం(4) గంటల సమయంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జోగిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు"పట్లూరి శివశేఖర్"అన్నగారిఆదేశానుసారం మృతి చెందిన"అంతం జయశ్రీ"ఇంటి వద్దకు వెళ్లి వారి భర్త"అంతం శ్రీను"కు 5000/-రూపాయలుఆర్థిక సహాయం అందించడం జరిగింది. అమె మృతికి ముదిరాజ్ సంఘం ప్రక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తున్నాం..ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా కోరుకుంటు కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్,డిబి నాగభూషణం, చాపల వెంకటేశం,అల్లే శ్రీకాంత్,డాకూరి శ్రీనివాస్,అంతం దానయ్య,జలగారి యాదయ్య,జంగిలి వెంకటేశం,నాగులపల్లి ముద్దుకృష్ణ,జోగయ్య, విజయ్,శేఖర్, రాజు,వీరేశం,శ్రీను, తదితర ముదిరాజ్ కులబంధువులు కాలనీ కి చెందిన పెద్దలు,మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## సదాశివపేట లో బిఆర్ఎస్వీ- బనకచర్ల జంగ్ సైరెన్






**సాధశివాపెట్ మండల ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి కృష్ణ నదు ల అనుసంధానం తో బనకచర్ల లో నిభంధనలకు విరుద్దంగా చేపట్టిన ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జంగ్ సైరెన్ కార్యక్రమాన్ని ఈరోజు సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గౌరవ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు సంగారెడ్డి నియోజకవర్గ యంఎల్ఎ చింతా ప్రభాకర్ అన్న గారి ఆదేశాలతో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి ఆద్వర్యంలో చేపట్టడం జరిగినది.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జరుగుతున్న నష్టాన్ని కరపత్రాలను పంపిణీ చేసి వివరంగా వివరించడం జరిగినది. కేంద్ర జలసంఘం ఆమోదం, సిడబ్ల్యుసి ఆమేదం, అపెక్స్ కమిటీ ల అమోదం లేకుండా వరద జలాలలో మన తెలంగాణకు రావలసిన వాట తేల్చకుండా ప్రాజెక్టు నిర్మాణం అక్రమం అని తెలపడం జరిగినది.దీనికి సంభందించి మాజీ నీటిపారుదలమాత్యులు తన్నీరు హరీష్ రావు ఇచ్చిన ప్రెస్ మీట్ ను చూడాలని తెలిపినారు.. అదేవిధంగా కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్సూర్, జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్, పట్టణ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రోషన్, పాండు నాయక్, అక్షయ్, నాసర్, నాయకులు అఖిల్, నవీన్, కార్తీక్, శశి, శివ,రాకేష్, తరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు..

## పటాన్‌చెరు పట్టణంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి మరియు తొట్టెల ఊరేగింపుల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు

**జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరులోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముదిరాజ్ సంఘం, గౌనమ్మ యూత్, అంబేద్కర్ సంఘం, మహంకాళి యూత్, కోమరగూడెం లడ్డు, యాదవ్ సంఘం, టీం గౌతమ్ నగర్, ఓల్డ్ మార్కెట్, శ్రీ ప్రసంజనేయ స్వామి యూత్ సేవాదళ్ కమిటీ, అమీన్పూర్‌లో రత్నాల పవన్, రామచంద్రపురంలోని సాయి కృష్ణ, ఇస్నాపూర్‌లో రవి ఆధ్వర్యంలో పలారం బండి మరియు తొట్టెల ఊరేగింపులు ఎంతో శోభాయమానంగా నిర్వహించబడ్డాయి.బిఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా హాజరైన మాదిరి ప్రిథ్వీరాజ్ అమ్మవారిని దర్శించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. అమ్మవారికి బోనం సమర్పించడం, ఊరేగింపుల్లో పాల్గొనడం మన భక్తిశ్రద్ధకు ప్రతీక. ఇటువంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని ప్రిథ్వీరాజ్ తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుంది...

మంద రవికుమార్ ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని,సంవత్సరానికి 12 వేల రూపాయలు జీవనభృతి కల్పిస్తామని, సామాజిక ఆటో భద్రతను కల్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్లను నిండా ముంచిందని ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఫ్రీ కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 87 మంది ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు చేసుకున్నారని వారి సమాధుల పునాదుల మీద ఆర్టీసీలో సంబరాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కామారెడ్డి లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద రవికుమార్ మాట్లాడుతూ అన్నారు. స్థానిక ఎన్నికల ముందు మంచిర్యాలలో ఆటోల బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆ సభతో కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగుడాల సాయిలు, ఉమార్ ఖాన్, అల్తఫా,ఎల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ: కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**రంగారెడ్డి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఎండనక వానవక పనిచేసే పారిశుధ్య కార్మికుల కొరకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే విధంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్మికుల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందించిన సేఫ్టీ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లోకసభలో కొత్త అటెండెన్స్ వ్యవస్థ ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** పార్లమెంట్లో ఎంపీలకు డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఈ కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు లోక సభ ప్రకటించింది. ఎంపీలకు కేటాయించిన సీట్లలో నుంచి ఎలక్ట్రానిక్ అటెండెన్స్ నమోదు కానున్నాయి. జూలై 21 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డిజిటల్ అటెండెన్స్ అమలు చేయడానికి పూర్తి ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

## వర్షాల ఎఫెక్ట్.. వర్క్ ఫ్రమ్ హెూమ్ చేయండి: పోలీసులు హెచ్చరిక



**రంగారెడ్డి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** వర్షాల ఎఫెక్ట్ వర్క్ ఫ్రమ్ హెూమ్ చేయాలని పోలీసులు హెచ్చరించారు, తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు.అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని, ఉద్యోగులు వీలైతే వర్క్ ఫ్రమ్ హెూమ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వాతావరణ శాఖ రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఝరాసంగం నందు తేది 23-07-2025 రోజున హుండీలు విప్పి లెక్కించగా (65) రోజులకు ఆదాయం రూ 28,లక్షల 79,వేల 750, రూపాయలు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షకులు శశిధర్ గారు చైర్మన్ చంద్ర శేఖర్ గారు ఈఓ శివ రుద్రప్ప గారు. ధర్మకర్తలు మల్లయ్య స్వామి నవాజ్ రెడ్డి శివకుమార్ మల్లికార్జున్ శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి కామారెడ్డి జిల్లా మరియు శ్రీ భ్రమరాంబిక సేవ సమితి జహీరాబాద్ వారు, ఆర్చక %డ% సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## కొలనుపాక విద్యార్థినికి గోల్డ్ మెడల్ ప్రధానం



**ఆలేరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన నందదీపం యశోద వెంకటేష్ ల కుమార్తె రోహిణి నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, సీనియర్ జర్నలిస్ట్ బైరీ విశ్వనాథం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు, నేహా యూత్ అసోసియేషన్ సభ్యులు, 1987, 88 10వ తరగతి విద్యార్థులు రోహిణి అభినందించారు....

## సంగారెడ్డిలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని సంగారెడ్డిలో సంఘ భవనంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా కనకరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉప అధ్యక్షులుగా కళ్యాణి, బాయ్ కార్యనిర్వహణ అధ్యక్షునిగా సత్యనారాయణ, అడిషనల్ సెక్రటరీగా రవికుమార్, కోశాధికారిగా రాములు, ఎన్నికయ్యారు నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

## పెండింగ్ స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి స్ ఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్ డిమాండ్ చేశారు.

నెప్పి -2020 రద్దు చేసి, తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయకుండా తీర్మానం చేయాలి.

ఈ రోజు వామపక్ష విద్యార్థి సంఘాలు ( ఎస్ ఫ్ ఐ -పి డి స్ యు) ల జోగిపేట ఆధ్వర్యంలో విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది...




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్,పి డి ఎస్ యు జిల్లా నాయకులు లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పరుస్తున్న ఇతవరకు కూడా విద్యాశాఖ మంత్రిని నియమించాలి. రోజురోజుకి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. విద్యార్థుల రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ దాదాపు 8,000 కోట్లకు పైగా ఈ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది. కావున పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఇఓ, డిఇఓ, లెక్చరర్స్,ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలి,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల, హాస్టల్స్ భవనాలుకు స్వంత భవనాలు నిర్మించాలి.గురుకులాల సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలి. సంక్షేమ హాస్టల్లో పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. బడ్జెట్, చిన్న ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి.ఆర్థిక సహకారం అందించాలి... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు . రాజు. అనిల్. కుమార్. పిడి ఎస్ యు నాయకులు. నాని. గణేష్. తదితరులు పాల్గొన్నారు

## సింగూర్ ప్రాజెక్టును పరిశీలించిన ఎస్పీ



**పుల్కల్ మండల ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** పుల్కల్ మండలం సింగూరు లోని ప్రాజెక్టును సంగారెడ్డి ఎస్పీ పారితోష బుధవారం పరిశీలించారు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీటి గురించి అడిగి తెలుసుకున్నారు రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను పోలీస్ సిబ్బందికి సూచించారు ప్రాజెక్టు వద్ద పోలీస్ బందోబస్తుగా ఏర్పాటు చేయాలని ఎస్సై విశ్వజన్ కు ఆదేశించారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని ములకలపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద శ్రీకాంత్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి, బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట బిక్షపతి, శ్రీనివాస్, అంజయ్య, గద్దమీది కిష్టయ్య, సందేపల్లి పోచయ్య, కోట మల్లేష్, ఎల్ల స్వామి, బాలు యాదవ్, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు...

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర్ రాజనర్సింహ

స్వయం సహాయక సంఘాల మహిళల కు ?64.81 కోట్లు చెక్కులు పంపిణి

మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది.

రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం.

రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం.

విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం .

అందోల్ లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు.



**అందోల్ మండల్ ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు . ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు . ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు ?53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: ?10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: ?51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: ?64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ పాండు , ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సంస్థల పరిష్కారం కోసం విద్యాసంస్థల బంద్




విద్యాసంస్థల బంద్ విజయవంతం....

**ఆత్మకూర్ ఎం, జూలై 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫ్లీజ్ రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేసి, విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇచ్చిన రాష్ట్ర విద్యార్థి సంఘాల బంద్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్య సంస్థల బందును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రితిక్, ప్రణయ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వ విద్యారంగా సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలతో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక, నేటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ప్రైవేటు విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని చెప్పారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను గత ఆరు సంవత్సరాల నుండి 8,150 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి సైతం కేటాయించకుండా, విద్యారంగాన్ని భ్రష్టు పట్టించేందుకు ప్రభుత్వం కలయాపన చేస్తుందని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేసేందుకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి, రద్దు చేసేంతవరకు సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల వసతి గృహాలలో కలుషిత ఆహారం తిని అనేకమంది విద్యార్థులు చనిపోతున్న కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. గురుకులాలలో పూర్తిస్థాయి అధ్యయనాలనుకున్న సాగించడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు అనేకం శిధిలవస్థలో ఉన్న, నూతన వసతి గృహాలను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్, గురుకుల పాఠశాలలో జరిగిన ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనంలో నడుస్తున్న ఎస్ఎంహెచ్ వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోని విద్యారంగ సంస్థలలో నెలకొన్న సమస్యలతో పాటు విద్యారంగాన్ని రక్షించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ విద్యాసంస్థల బంధు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేముల బిక్షం, సత్యనారాయణ రెడ్డి, ఏపూరి బుగ్గ రాములు, ఎరుకల వెంకన్న, మణికంఠ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవంతం అయిన విద్యాసంస్థల బంద్..





**ఆలేరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని విద్యాసంస్థలను బహిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ గత పది ఏళ్ల క్రితం కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను విస్మరించినట్లుగానే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిపోతున్న విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. కనీసం విద్యాశాఖ మంత్రిని సైతం నియమించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు. విద్యాశాఖ మంత్రి నియమించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన కొనసాగించడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యారంగపై ఉన్న చిత్తశుద్ధి చెప్పకనే చెప్పినట్లుగా ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతూ, అనేక పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసం మరుగుదొడ్ల సదుపాయం లేక విద్యార్థినిలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల కాకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువును మధ్యలోనే ఆపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాలయాలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అందాల పోటీల పేరుతో, ఓట్ల రాజకీయాలకు వందల, వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు. రేపటి పౌరులు అయిన విద్యార్థులకు మెరుగైన జీవితాల కోసం ప్రభుత్వం దృష్టి సారించలేదని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడే రైతుబంధు, రుణమాఫీలు అంటూ ఓటర్లకు గాళాలు వేస్తూ విద్యార్థులకు ఓటు హక్కు లేదని ఉద్దేశంతో వారిని గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. వెంటనే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరచి విద్యారంగంపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పుస్తకం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి, పేద విద్యార్థులు ఉన్నత చదువుకునేందుకు సహకరించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేసి, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాలను ఐక్యలు చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాచకొండ ఉదయ్, మామిడాల మహేష్, కోమ్మిడి నరసింహ, అజయ్, రాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు....

## భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.





**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** బుధవారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి రైతు వేదికలో లారస్ ల్యాబ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇక్రిసాట్ సంయుక్తంగా కలిసి రైతులు వ్యవసాయ సంక్షేమం కోసం భూ పరీక్ష వాహనం ద్వారా రైతుల ముంగిట్లోకి భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను నేల ఆరోగ్య కార్డు రూపంలో అందించడం పంటలకు సరైన మోతాదులో రసాయన ఎరువుల వినియోగం ద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించడం తద్వారా అధిక దిగుబడులు సాధించుకుంటూ నేల సంరక్షణ దోహదం చేయడం పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని అన్నారు. ఈ వాహనం ద్వారా రైతు పొలం నుండి సేకరించిన మట్టి నమూనాలను ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి రైతులకు నేల ఆరోగ్య కార్డును అందజేయడం జరుగుతుందన్నారు . భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, మీ పొలానికి ఏ రకాల ఎరువులు అవసరమో తెలుసుకోవచ్చు మరియు తదనుగుణంగా పంటలను సాగు చేసుకోవచ్చు. అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం హవేలీఘన్పూర్ మండలం కుచాన్పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు ఇక్రిసాట్ వారి ద్వారా భూసార పరీక్షలు నిర్వహణ అనే అంశంపై క్షుణ్ణంగా విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ గారు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు డార్ పుష్పాజిత్ చౌదరి , విజయ రంగనాథ్ , ఏ డి ఏ విజయ నిర్మల, ము ఈ ఒ మదన్ మోహన్ ము ఏ ఓ బాల్ రెడ్డి ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఏ ఈ ఓ లు రైతులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## హరీష్ రావుకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



**ఆలేరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, హరీష్ రావు బుధవారం నాడు హైదరాబాదు నుండి వరంగల్ కు వెళుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామ సమీపంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, ఆలేరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్ ముదిరాజ్, సిరిగిరి విద్యాసాగర్, కందుల రామన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, కందుల శంకర్, సరాబ్ సంతోష్ కుమార్, కుతాటి అంజన్ కుమార్, బీజని మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**యాదగిరిగుట్ట జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు 50 బస్తాల సిమెంటు ఉచితంగా అందిస్తానని ప్రకటించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి బుధవారం నాడు లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు....

# ఈ నెల 28 నా వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయండి

కోట్ల పూర్ ఆనంద్

వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు,

ఈ నేల 28న గౌరవ పద్మ మందకృష్ణ మాదిగ సంగారెడ్డికి వస్తున్నారు,,,,

జిల్లాలోని ప్రతి గ్రామం నుండి వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు జిల్లా సన్నాహక సదస్సుకు తరలిరావాలి,

వి ఎస్, రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సంగారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సమన్వయంలో అబ్రహం మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోట్లపురం ఆనంద్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయండి ముఖ్య అతిథులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు విచ్చేయుచు న్నారు కావున వికలాంగులకు 6000 వేల పింఛను వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 హెచ్ఐవి బాధితులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు పింఛను పెంచుతామని, అలాగే కండరాల క్షీణితతో బాధపడుతున్న బాధితులకు 15000 పెన్షన్ ఇవ్వాలని అప్పట్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి చేయుట పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం వి ఎస్ రాజు మాదిగ రాష్ట్ర ఎంఎస్పి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీతా కార్మికులు హెచ్ఐవి బాధితులు పీఎస్ఆర్ గార్డెన్ బహిరంగ సభకు తరలిరావాలని పింఛన్ల పెంపుకై జరుగు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో:
పెద్ద గీత మాదిగ
ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు
సదాకుల కృష్ణ మాదిగ
ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు,
ఉల్లాస్ మాదిగ
ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి,
దేవరంపల్లి అశోక్ మాదిగ ఎంజెఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ ,
గంధగల్ల ప్రసాద్ మాదిగ ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి,
చంద్రశేఖర్ మాదిగ
ఎమ్ ఇ ఎఫ్ జిల్లా నాయకులు,
ఫోట్బొల్ల వెంకటేష్ మాదిగ
పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్,
జయరాజ్ మాదిగ
ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు,
తుమ్మల యాదగిరి
విహెచ్పిఎస్ సంగారెడ్డి డివిజన్ ఇంచార్జ్,
సాయిబాబా మాదిగ
అందోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎంఆర్పిఎస్,
నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
ఎమ్మార్పీఎస్,
కొంగేరి కృష్ణ మాదిగ పతాన్ చెరువు నియోజకవర్గం
ఎర్రోళ్ల రమేష్ మాదిగ
చౌటపూర్ మండల అధ్యక్షులు
మల్లెపల్లి శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు,
నల్లోల్ల మొగులయ్య మాదిగ రవికుమార్ మాదిగ, టింకు మాదిగ, నటరాజ్ మాదిగ బండ రాజు మాదిగ, పెంటయ్య మాదిగ, విల్సన్ మాదిగ, రాజేందర్ మాదిగ, రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమ నమస్కారాలతో ......
మీ...
మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ యమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

# మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్డీవో రమాదేవి ఆకస్మిక తనిఖీ లు







మెదక్ జిల్లా ప్రతినిధి అఖండ భూమి న్యూస్ జూలై 23

గ్రోమోర్ ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించిన ఆర్డీవో.

యూరియా నిల్వల గురించి డిస్ప్లే ఉండాలి

సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

రైతు ఫోన్ నెంబర్ తో సహా అమ్మకాల వివరాలు ఉండాలి

మెదక్ ఆర్డీవో రమాదేవి

**జూలై 23 (అఖండ భూమి న్యూస్):** జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మెదక్ ఆర్డీఓ రమాదేవి తెలిపారు బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఫర్టిలైజర్ షాపును ఆకస్మికంగా ఆర్డీవో రమాదేవి సందర్శించారు షాప్ ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డు ను ఆర్డీవో రమాదేవి ముందుగా పరిశీలించి... ఆ తర్వాత... ఇప్పటివరకు ఎంత మంది రైతులకు యూరియా అమ్మారు? ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారు అని షాప్ యాజమాన్యం ని అడిగి తెలుసుకున్నారు అనంతరం గోదాం లో ఉన్న స్టాక్ ని ఆర్డీఓ పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ... జిల్లా లో ఎలాంటి యూరియా కొరత లేదని.... అనవసరం గా కొరత సృష్టి స్తే ఉపేక్షించేది లేదన్నారు పక్కాగా అమ్మకాలు జరగాలని.. ఏ రైతుకు ఎంత అమ్ముతున్నారో... వారి ఫోన్ నెంబర్ తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర పోలీసు అధికారులు, అగ్రికల్చర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు లో చేరిన పారిశుద్ధ్య కార్మికులు





**మోత్కూర్ జూలై 23 (అఖండ భూమి న్యూస్):** నిరంతరం కార్మికుల పక్షాన నికరంగా నిలబడి పోరాడే ఏకైక కార్మిక సంఘం సిఐటియు మాత్రమేనని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని పోతాయి గడ్డ%శ్రీశీ% పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న బిఆర్ఎస్కెవి, ఇతర కార్మిక సంఘాలకు చెందిన మున్సిపల్ కార్మికులు సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారిని సాధనంగా సంఘంలోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర కార్మిక సమస్యల పరిష్కారం కోసం జూలై 26న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు వెట్టిచాకిరి చేస్తున్న, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు అనేక ప్రాంతాలలో నేటికీ ఈఎస్ఐ, ఈపీఎఫ్ లాంటి కార్మిక చట్టబద్ధ సౌకర్యాలు అమలు జరగడం లేదని అన్నారు. ఆరోగ్య భద్రత కల్పించి, మున్సిపల్ కార్మికను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్భవించాలని పిలుపునిచ్చారు. సిఐటియు లో చేరిన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సిఐటియు నిరంతరం కార్మికులకు అండగా ఉండి, ఉద్యమాలు నిర్వహిస్తుందని హామీ ఇచ్చారు. పాలక ప్రభుత్వాలు ఆనందించే కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు చేసే ప్రతి ఉద్యమాలలో పోరాట స్ఫూర్తితో భాగస్వాములు అయి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ నూతన కమిటీ అధ్యక్షులుగా డి లింగమ్మ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మి, ఎన్ అండాలు, ఎం బిక్షం, కార్యదర్శిగా ఎం ఎల్లయ్య, అరవింద్, వెంకన్న, యాదగిరి, కోశాధికారిగా కే స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సామా శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎస్కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి



కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

ఆర్మూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

**రీజినల్ మేనేజర్ జ్యోత్స్న మాట్లాడుతూ..**

మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత బస్ స్టేషన్లలో ఉచిత మరుగుదొడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలే కాకుండా, కళాశాలలకు వెళ్లే విద్యార్థినిలు, ప్రభుత్వ ఉద్యోగినీలు సద్వినియోగం చేసుకున్నారని, వీరే కాకుండా మహిళల కుటుంబ సభ్యులు కూడా మా లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా, ప్రయాణికులు పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చెప్పినట్టుగానే నెలరోజుల్లోపే మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 18 నెలల్లోనే 200 కోట్ల మంది మహిళలు సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి 6680 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. మా లక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో బీసీలకు సరైన ప్రాధాన్యత లేదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో బీసీలకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని బీసీ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధి చింతల నీలకంఠం అన్నారు. బుధవారం హైదరాబాద్ (సోమాజిగూడ) ప్రెస్ క్లబ్ లో బీసీ జర్నలిస్ట్ జేఏసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రతినిధి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఐక్యమత్యంతో ఏదైనా సాధించవచ్చన్నారు. విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ ప్రతినిధి శీర్ల వంచ కృష్ణ మాచార్యులు మాట్లాడుతూ నాటి నుండి నేటివరకు బీసీలు అణిచివేతకు గురి అవుతూనే ఉన్నారన్నారు. ఇప్పటికైనా బీసీలు ఒక తాటిపైకి రావాలన్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుండి కుల సంఘాల జర్నలిస్టు ప్రతినిధులు బి ప్రవీణ్ గౌడ్, సునీల్, గోవర్ధన్, రాజేందర్ నాథ్తో వెళ్లగా ఆ కార్యక్రమంలో వీరితో పాటు 170 మంది బీసీ జర్నలిస్ట్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ

**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులతో కలిసి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని

**ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు.**

అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత బస్సు ద్వారా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి

ప్రభుత్వ విప్ బిర్లా వెల్లడి....





**ఆలేరు జూలై 23.(అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండో రోజే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించిన మహాలక్ష్మి (ఉచిత బస్సు ప్రయాణ పథకం) ద్వారా నేటి వరకు 200 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్ర మహిళలు మొత్తం 6,680 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా టిజిఆర్టిసి నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట రెడ్డితో కలిసిపాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణించగలుగుతున్నారని చెప్పారు. గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని అన్నారు. బస్సులను అద్దెకు ఇవ్వడం, పెట్రోల్ బంకులు మంజూరు చేయడం ద్వారా మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గం కల్పిస్తున్నామని వివరించారు. ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి మహిళలను యజమానులుగా చేసిన ఘనత కూడా ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు, అధికారులు, యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్న ప్రతి మహిళకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.....

# జిఎంపిఎస్ నూతన కమిటీ ఎన్నిక



**భువనగిరి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల రాయగిరిలోని లింగ బసవ గార్డెన్లో గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభల అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బండారు నరసింహ, అధ్యక్షులుగా మద్దేపురం రాజు, ఉపాధ్యక్షులుగా బుడమ శ్రీశైలం, మద్దేపురం బాల్ నరసింహ, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల నరసింహ, ఆయా కార్యదర్శులుగా కొండే శ్రీశైలం, నారి వెంకటేశం, జిల్లా నాయకులు పాక జహంగీర్, ర్యాకల శ్రీనివాస్, మన్నెబోయిన రాజలింగం, కడెం బీరప్ప, క్యాసాని నవీన్, కర్రె మల్లేష్, నారి మల్లేష్, బుగ్గ లక్ష్మయ్య, నర్రంల గణేష్, కళ్లెం సోమయ్య, గున్నబోయిన ఐలయ్య, జనిగల యాదయ్య, గాజుల అంజయ్య, కడారి కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గొర్రెల కాపరులకు గుర్తింపు కార్డులను ప్రభుత్వం అందించి, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు నష్టపరహారం అందించాలని కోరారు. గొర్రెలకు ఉచిత బీమా సౌకర్యం, గొర్రెల కాపరులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. విత్తన పొట్టేళ్లను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. నగదు బదిలేని వెంటనే ప్రారంభించాలని సూచించారు. గొర్రెల, మేకల పెంపకం దార్ల హక్కులకై నిరంతరం పోరాడుతామని హామీ ఇచ్చారు....

# కౌడిపల్లి మండల రెవెన్యూ అధికారుల అండర్ దండలతోనే భూములు ఆక్రమణకు గురవుతున్నాయి



**కౌడిపల్లి మండల్ ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామపంచాయతీ పరిధిలోని 447 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి అక్రమంగా సాగు చేస్తున్న.. అధికారులు పట్టించుకోవడంలేదని, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల అండదండలతోనే భూములు అక్రమనకు గురవుతున్నాయని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని గ్రామస్తులు కోరారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయం

చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం స్ఫూర్తిదాయకం..

అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ఈరోజు కలెక్టరేట్లో కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు కలిసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,000 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని కామారెడ్డి జిల్లాలో 100 పైగా చిన్నారులు ఈ వ్యాధితో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించి దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కినందుకు జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు ఇంతటి విజయాన్ని సాధించిన కామారెడ్డి రక్తదాతల సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,వెంకటరమణ,డాక్టర్ పట్ల అనిల్ కుమార్ లను అభినందించడం జరిగింది. ఈ విజయానికి రక్తదాతలకు, మీడియా ప్రతినిధులకు, సహకరించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు





**భువనగిరి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల రాయగిరిలోని సహృదయ వృద్ధ అనాధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంటులో ప్రభుత్వ విధానాలపై ఉద్యమిస్తూ, ప్రజల పక్షాన పని చేస్తూ, అధిక నిధులు తీసుకువచ్చి భువనగిరి పార్లమెంటును దేశంలోనే ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంఎంటిఎస్ నిర్మాణం కోసం నిధులు తీసుకువచ్చి తన పుట్టినరోజు కానుకగా నియోజకవర్గ ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, టిపిసిసి నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల బాలయ్య, శివ, సుధాకర్, పాండు, శివ, సహృదయ వృద్ధ అనాధాశ్రమం నిర్వాహకులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు....

### 30న జరిగే సమావేశానికి గులాబీ

## దండు పెద్ద సంఖ్యలో తరలిరావాలి



**అడ్డగూడూర్ జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని పార్టీమట్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జూలై 30న నిర్వహించే బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరవుతారని ముఖ్యఅతిథిగా అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చాను.

## శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ అందాలు తనివి తీరనివి

–సందర్శించిన ఆర్మూర్ వాసులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ అందాలను ఆర్మూర్ ప్రాంతానికి చెందిన వాసులు బుధవారం తిలకించారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలోని కోటార్ మూర్ కు చెందిన పలువురు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ క్వార్టర్ లోని ప్రకృతి అందాలను, పచ్చందనాలను, ప్రాజెక్టులోని నీటి తుంపర్ల అందాలను ప్రత్యక్షంగా వీక్షించి ఎంతగానో ఆనంద భరితులయ్యారు. ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లోని పచ్చిక బయలు ఆహ్లాదకర వాతావరణంలో భోజనాలు చేసి కబడ్డీ, కోకో, క్రికెట్ ఆటలను ఆడడంతో పాటు ప్రాజెక్టు శివారులలోని నీటి అందాల మధ్య ఫోటోలను తీసుకొని మంత్రముగ్ధులై ఆనంద పరవశులయ్యారు. పలు సినీ గేయాలపై నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ అందాలను సందర్శించిన వారిలో యల్ల గంగారెడ్డి పద్మ దంపతులు, రాజేందర్ రెడ్డి లలిత దంపతులు, మోహన్ రెడ్డి పద్మ దంపతులు, సంతోష్ రెడ్డి అనిత దంపతులు, సాయి రెడ్డి కావ్య దంపతులు, మహేష్ రెడ్డి హారిక దంపతులు , గోరింటాల నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## భీంగల్ మున్సిపాల్ పరిధిలో బసిస్టాండ్ వద్ద గటేరు లేక ఆగిపోయిన నీళ్లకు పరిశీలిస్తున్న కమిషనర్



**బాల్కొండ నియోజకవర్గం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో వర్షాకాలం నీళ్లు నిల్వ ఉండే ప్రాంతంలో నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని సిబ్బందిని భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆదేశించారు. ఒకటో వార్డులోని రాజారాం నగర్ కాలనీలో మురికినీరు నిల్వ ఉండడంతో మున్సిపల్ సిబ్బందిని వాటిని తొలగించాలని ఆదేశించడం జరిగింది భీంగల్ కమిషనర్ మాట్లాడుతూ ఎక్కడైనా మున్సిపల్ పరిధిలో వర్షాకాలం నీళ్లు రోడ్లమీద ఆగకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి చెప్పడం జరిగింది గత నెల క్రితం అఖండ భూమి పత్రికలో వచ్చిన వార్త చూసి పనులు చేపట్టడం జరుగుతుందని ప్రజలు చెప్పుకుంటున్నారు ముఖ్యంగా ఎంపీడీఓ కార్యాలయం వెళ్లాలన్న మురికి నీరు వలన కాలనడక వెళ్లడం కష్టమవుతుందని ఎంపీడీవో ఆఫీస్ పనులు గురించి వచ్చిన వాళ్లు బాధపడుతున్నారు మురికి కాల్వ నీరు వెంటనే వారు మురికి నీరుని తొలగించడం జరిగింది. వర్షాకాలం దృశ్య పట్టణంలో ఎక్కడ కూడా వాటర్ నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. భీంగల్ బస్సు స్టాండ్ వద్ద ప్రయాణికులకు బురద వలన మహిళలు బస్సు ఎక్కాలంటే భయంతోలను గురవుతున్నారు ఈ సమస్యని మున్సిపల్ కమిషనర్ వెంటనే పరిష్కారం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## రామడుగు ప్రాజెక్టు నుంచి వస్తున్న నీళ్ళని రాకుంట అడ్డుకున్న చింతలూరు గ్రామస్తులు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** రామడుగు కాలువ చివరి ఆయకట్టుకు సాగునీరు రాకుండా అడ్డుకట్ట ఆందోళనలో చివరి ఆయకట్టు రైతులు రామడుగు కాలువ నుండి చివరి ఆయకట్టు అయిన నడుకూడ ,వాడి చెంగల్ ,బడా భీమల్ కి సాగు నీరు రాకుండా కాలువను తవ్వి పైపు లైన వేస్తున్నారు అన్న సమాచారం తో చివరి ఆయకట్టు అయిన బడా భింగాల్, చెంగల్ నడుకూడ వాడి రైతులు వెళ్లి చూస్తే అక్కడ రామడుగు కాలువను తవ్వి చెరువులోకి కాలువ తీసి ఉడడం గమనించిన రైతులు కింది ఆయకట్టు రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలా కాలువ తవ్వుతారు అని అధికారులని ప్రశ్నించారు. ఇక్కడ కాలువ తవ్వడంతో కిందికి నీళ్లు వచ్చే పరిస్థితి లేదు అని చివరి ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. చింతలూరు గ్రామస్తులను అడిగితే మాకు పర్మిషన్ ఉంది అందుకే అధికారులు కాలువ తవ్వరు అని సమాధానం ఇచ్చారు. చివరి ఆయకట్టు రైతులు మాకు నీళ్లు రాకుంటే పెద్ద ఎత్తున నాలుగు గ్రామాల రైతులం రోడ్డు ఎక్కి ఆందోళన చేస్తాం వచ్చిన అధికారులని నిలదీయడం జరిగింది పురాత కాలం నుంచి వస్తున్న కాలువని ఇప్పుడు అధికారులు చింతలూరు రైతులకు చెరువుల్లోకి పైపు మూసుకొని నీళ్లు మలుపుకోవాలని ఏ పద్ధతిలో వాళ్ళని పర్మిషన్ ఇస్తారని నాలుగు గ్రామాల రైతులు అధికారులని నిలదీయడం జరిగింది ఈ వాదన రేపు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గారికి అడుగుతామని రైతులు తెలిపారు

## ఘనంగా మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు జరుపుకున్న... జరిపేటి జైపాల్.



**రంగారెడ్డి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు ఎంపీసీ రాష్ట్ర చైర్మన్ క్యాంపస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు రాజేందర్. మహిషా. ఆకాష్. నవీన్ తథలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

యు ఎస్ పి సి




**బాల్కొండ నియోజకవర్గం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమము లో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మండల తాసిల్దార్ కార్యాలయంలో భీంగల్ తాసిల్దార్ ద్వారా వినతిపత్రం సమర్పించడం జరిగినది. పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యూఎస్పీసీ నాయకులు డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి ) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు బుధవారం నాడు భీంగల్ మండల తహసీల్దార్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వినతి పత్రము సమర్పించడం జరిగినది అలాగే ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ,నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి మండల నాయకులు సంగీత , భూమేశ్వర్, ఇమ్మాన్యుయేల్, రాజ్ కుమార్ బి. జాన్ విల్సన్ అధ్యక్షులు, గట్టు ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కుమార్తె జన్మదిన సందర్భంగా విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన తీన్మార్



**తుర్కపల్లి జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న తన కుమార్తె జన్మదినం సందర్భంగా విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, విద్యాశాఖ అధికారి, తాసిల్దార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలలో నాణ్యమైన విద్య, విద్యకు అనుకూలమైన సౌకర్యాలు ఉంటాయని అన్నారు. ప్రైవేటు పాఠశాలల బస్సులు గ్రామాలలో తిరుగుద్దని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు చొరవ తీసుకొని ప్రైవేటు బస్సులను నియంత్రించాలని సూచించారు....

## వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది




**యర్రగొండపాలెం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రపురం మొగుళ్లపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న వంగతోట పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి మండల కె. నీరజ మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి పడుతున్న వర్షాలకు రైతులు నాటుకునే విత్తనాలు తప్పక విత్తన శుద్ధి చేసుకోవాలని, కంది పంటకు కంచ పంటగా జొన్నలు నాటుకోవాలని మరియు గులాబీ రంగు పురుగులు రాకుండా లింగాకర్షణ బుట్టలు పెట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఆది రెడ్డి ఉద్యాన వన పంటలకు సంబంధించి ప్రభుత్వ పథకాలు వివరించారు వంగతోటలో రసం పీల్చు పురుగుల ఉద్రితిని తెలుసుకోవడానికి పసుపు రంగు,నీలపు రంగు జిగురు అట్టలు వాడాలని సాగుచేసిన ప్రతి పంటను ఈ.పంట నమోదు చేసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ప్రసన్న మరియు టి. పొట్టయ్య,డి. ధనేశ్వర్ నాయక్. సిబ్బందులు డి.పార్వతి బాయ్ డి. శాంతి బాయ్ రైతులు పాల్గొనారు .

## ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుర్రాల.



**ఆలేరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ ఎంపీ చామలను కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ నుండి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం వరకు ఎంఎంటీఎస్ రైలు మార్గాన్ని పొడిగించేందుకు కృషి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, రైల్ మార్గాన్ని తొలగించినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎంపీకి ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తదితరులు పాల్గొన్నారు...

# విపిఆర్ కృషితో సాకారం కానున్న కార్మికుల కల

- కార్మికుల సంక్షేమం, భరోసా ఇచ్చేలా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం
- టెండర్లు ఆహ్వానించాలని కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి
- అన్ని అనుమతులు, స్థల సేకరణ పూర్తయ్యాయని వెల్లడి



**నెల్లూరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** హాస్పిటల్ పూర్తయితే వేలాది మంది అసంఘటిత రంగ కార్మికులకు ఎంతో మేలు నెల్లూరు జిల్లా పరిధిలో కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వారికి భరోసానిచ్చేలా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నెల్లూరు జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని గత ఏడాది కాలంగా కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ, మరియు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ , ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ ను పలు దఫాలుగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ రోజు బుధవారం కేంద్రమంత్రిని మరోసారి కలిశారు. హాస్పిటల్, క్వార్టర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీ లోని మంత్రి కార్యాలయంలో మనసుఖ్ మాండవీయను కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులను, స్థల పరిశీలన పూర్తయిన వివరాలను మంత్రికి వివరించారు. నెల్లూరులో 100 పడకల ఇయస్ ఐ ఆసుపత్రి మరియు సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు.ఆసుపత్రికి ఇప్పటికే తగిన స్థలాన్ని గుర్తించామని, అదనంగా, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం ఒక ఎకర భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఈ స్థలాలు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని, సంబంధిత అధికారుల తనిఖీలు కూడా సక్రమంగా పూర్తయ్యాయన్నారు.నెల్లూరులో 100 పడకల ఇయస్ ఐ ఆసుపత్రి ఏర్పాటు వల్ల శ్రామిక వర్గ జనాభాకు, ముఖ్యంగా ఈ ప్రాంతంలో అసంఘటిత రంగంలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న కార్మికులకు ఒక వరం అవుతుందని, ఈ సౌకర్యం నాణ్యమైన వైద్య సంరక్షణను పొందేందుకు శ్రామిక శక్తి మరియు వారి కుటుంబాల మొత్తం సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు ఎంతో దోహదపడుతుందని వెల్లడించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి హాస్పిటల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఆదోని డివిజన్ లో ప్రజా ప్రతినిధులు ఒత్తిడి వల్ల రిజర్వేషన్, ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ ద్వారా చదువుతున్న కొంతమంది విద్యార్థులకు ప్రభుత్వ కేజీబీవీ విద్యా సంస్థలలో సీట్లు రాకుండా పోతున్న పరిస్థితి ఏర్పడింది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి PDSO రాష్ట్ర నాయకులు తిరుమలేష్

జిల్లా అధ్యక్షుడు ఉదయ్ మాట్లాడుతూ...



**జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఆదోని డివిజన్ లో కొన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి కేజీబీవీ టీచర్స్ పైన, ప్రజా ప్రతినిధులు చెప్పిన వాళ్లకు సీట్లు ఇవ్వలేదు. అని, ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ పై అధికారుల నుండి భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆదోనిలో జరుగుతున్నటువంటి విద్యా వ్యవస్థలో లోపాలపై లోతుగా విచారణ చేసి ఎవరి తప్పు ఉంటే వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని %ణూఖీ, ాణూాా% విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము.. అంతేగాని కేవలం కొంతమంది చెప్పారు అని సీట్లు ఇవ్వలేదని స్థానికంగా ఉన్నటువంటి ప్రిన్సిపల్ పై, రాజకీయ ఒత్తిడీలు పై అధికారుల నుండి తీసుకోవడం కరెక్ట్ కాదు. ఇలాంటివి జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి, అంతేకానీ ఎవరో చెప్పారని సీట్లు ఇచ్చినట్లయితే రానున్న రోజుల్లో తల్లిదండ్రులను సమీకరించి ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.... ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు...

## దూపాడు లో అక్రమంగా మట్టి తవ్వకాలు



**త్రిపురాంతకం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** దూపాడు క్రిస్టియన్ మతం వారు పవిత్రంగా భావించి ప్రార్థనలు (కొండ ప్రాంతంలో) చేసుకొనే పవిత్ర స్థలంలో నడిగడ్డ గ్రామానికి చెందిన వారు జేసీబీ మరియు ట్రాక్టర్లతో అక్రమంగా రాత్రి సమయంలో మట్టిని తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద లు అడ్డుకోవడంతో తాత్కాలికంగా ఆపివేయడం జరిగింది. మండల రెవిన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది ఈ విషయంలో స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం అందించాలని దూపాడు గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా



**యర్రగొండపాలెం అజూలై 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండ పాలెం మండలం లోని వీరభద్రాపురం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి కె. నీరజ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు మొదలైన అంశాల గురించి వివరించారు. ఉద్యానశాఖాధికారి పి. ఆదిరెడ్డి ఉద్యానశాఖ లోని పథకాలు, సబ్సిడీ వివరాలు, మరియు మిరప, బొప్పాయి, టమాటో పంటలలో చీడపీడల గురించి వివరించారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, కంది, మొక్కజొన్న,, ప్రత్తి, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెరికల్చర్ టెక్నీకల్ అసిస్టెంట్ కె. ప్రసన్న, ఎ. ఇ. ఒ టి.పొట్టయ్య, డి.దనేశ్వర్ నాయక్ వి. ఎ. ఎ. పార్వతి మరియు రైతులు పాల్గొన్నారు.

## గుండా వారి ఫంక్షన్ లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల గుండా రాజా కుమార్తె వాణి ఫంక్షన్ బుధవారం నాతవరం కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి పదో తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శెట్టి శివ సత్యనారాయణ తమ్మిశెట్టి కోటేశ్వరరావు గొర్రె లావరాజు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## NTRనగర్ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించండి

– చివరి ఆయకట్టు సాగునీరు అందేలా చర్యలు తీసుకోండి.

– గృహ నిర్మాణ లబ్దిదారులకు బిల్లులు చెల్లించండి.

– జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**కోవూరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** సాగునీటి సంఘాలు, డ్రిస్టిబ్యూషన్ కమిటీలను సమన్వయం చేసుకొని రైతులకు ఎటువంటి యిబ్బందులు రాకుండా చివరి ఆయుక?ట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని 5 మండలాల్లో %చీ=% నగర్ కాలనీలలో తాగునీరు, రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. %చీ=% నగర్ కాలనీలలో శాశ్వత నీటి సరఫరా కల్పించేందుకు 3 కోట్ల 78 లక్షలు మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో 2017-18 నుండి 2019-20 సంవత్సరములలో ఇళ్ళు నిర్మించుకొని, ఆన్లైన్ లో బిల్లులు నమోదు చేసిన వాటికి ఇప్పటివరకు కూడా డబ్బులు చెల్లించలేదన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో 3,094 మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన 5 కోట్ల 26 లక్షలు త్వరతగతిన చెల్లించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి ఫారూఖ్, మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ దృష్టికి తెచ్చారు.

## మంత్రి కందులు దుర్గేష్ ను కలిసిన శ్రీ శివశక్తి క్షేత్రం ఆలయ ధర్మకర్త కె ఎస్ ఆర్ శర్మ...



**జూలై 23 (అఖండ భూమి న్యూస్):** టూరిజం,సినిమాటోగ్రఫీ సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను బుధవారం కాకినాడలో నాతవరం మండలం చిక్కుడుపాలెం గ్రామంలో గల శ్రీ శివశక్తి క్షేత్రం ఆలయ ధర్మకర్త వైఎస్ఆర్ శర్మ కలవడం జరిగింది. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారిని శ్రీ శివశక్తి క్షేత్రంలో నిర్మించబోతున్న నవరత్న మండపాన్ని, కోటి రుద్రాక్షలతో నిర్మించబోయే రుద్రాక్ష శివలింగానికి శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని అన్నారు. దానికి మంత్రివర్యులు స్పందిస్తూ తప్పకుండా శంకుస్థాపన కార్యక్రమానికి వస్తానని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి క్షేత్రం ఆలయ గౌరవ ధర్మకర్త పోలుపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటి



**కోవూరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** గత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను త్వరతగతిన చెల్లించాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు నియోజకవర్గానికి చెందిన వివిధ సమస్యలకు సంబంధించి ఆమె జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో భేటి అయ్యారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చెల్లించాల్సిన 8 కోట్ల 36 లక్షల రూపాయల కమీషన్ చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని ఆమె జెసి దృష్టికి తెచ్చారు. 2021 వరదల సందర్భంగా కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం మండలాలలోని రేషన్ షాపులలో తడిచిపోయిన బియ్యం, చక్కెర తాలూకు ఈపాస్ మిషన్లలో నమోదై వున్న స్టాక్ డేటాను సవరించవల్సిందిగా కోరారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

టిడిపి యూత్ అధ్యక్షులు శెట్టి లావ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల నాతవరం గ్రామం 89వ బూతులో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రస్తుత ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన పథకాల గురించి గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి మన ప్రభుత్వంలో జరుగుతుందని ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు సిలిండర్లు తల్లికి వందనం వార్డుల్లో ఎప్పటినుంచో ఉండిపోయిన సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేయడం జరిగిందని తొందరలో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రైతు భరోసా అందరికీ అందే విధంగా జరుగుతుందని ఆయన తెలిపారు రానున్న రోజుల్లో మన బూతులో అందరికీ ప్రభుత్వం ఇచ్చే పథకాలు అందే విధంగా మన ప్రభుత్వం చొరవ చూపుతోందని తొలి అడుగు సుపరిపాలన పోస్టర్లను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో కుందెం గంగాధర మహిళా కార్యకర్తలు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి సర్టిఫైడ్ ట్రైనర్‌గా ఎంపికైన షేక్ మహమ్మద్ ఖాసిం






**యర్రగొండపాలెం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** ఇంపాక్ట్ ఫౌండేషన్ నిర్వహించిన "ట్రెయిన్ ది ట్రైనర్" కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నివాసి షేక్ మహమ్మద్ ఖాసిం, షేక్ దస్తగీర్ కుమారుడు, సర్టిఫైడ్ ట్రైనర్‌గా ఎంపికై ఘనంగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఉన్న కత్రియా హోటల్‌లో ప్రముఖ మోటివేషన్ స్పీకర్, సైకాలజిస్ట్, మరియు ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ గంప నాగేశ్వరరావు నేతృత్వంలో ఘనంగా జరిగింది. ఈ శిక్షణలో ఒక వ్యక్తి తన సామర్థ్యాన్ని ఉపయోగించి సామాన్య స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగడం ఎలా అనే అంశాలపై ట్రైనింగ్ ఇవ్వబడింది. ఇందులో పాల్గొన్న షేక్ మహమ్మద్ ఖాసిం "ఉత్తమ శిక్షకునిగా" గుర్తింపు పొందారు. ఆయనకు ఈ ఘనతను విశ్వనాథం గురువు చేతుల మీదుగా అందించడం విశేషం. షేక్ మహమ్మద్ ఖాసిం మాట్లాడుతూ %-% "ఈ సర్టిఫికెట్ పొందడం నా జీవితంలో ఒక గొప్ప మైలురాయి. నా మండలం మరియు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మరియు కళాశాలల్లో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ శ్రీ సుధీర్ బంధంరావు గారు, సీనియర్ మెంటర్లు, మరియు ఇంపాక్ట్ ట్రైనింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు. షేక్ మహమ్మద్ ఖాసిం గారి విజయాన్ని కుటుంబ సభ్యులు, హర్షంతో అభినందిస్తున్నారు.

## అక్కడ జగన్ మోసాలు - ఇక్కడ రజినీ వేషాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు,సవాల్ స్వీకరించే దమ్ము లేదా




**చిలకలూరిపేట జూలై 23 (అఖండ భూమి న్యూస్):** బాబు షూరిటీ – మోసం గారంటీ అనే పేరు మీద పేటలో ఒక సభను ఏర్పాటు చేసి, ప్రజల తిరస్కరణకు గురైన నాయకులందరినీ పోగేసి బాబు పాలన మీద, పుల్లారావు అభివృధి కార్యక్రమాల మీద అసత్య ప్రచారాలు చేసుకుంటూ ప్రజలను మరోమారు మోసం చేద్దాం అంటే, వైసీపీ నేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది కాలంలో బాబు షూరిటీ సరిగా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలకు సమాధానంగా ఇటీవల పత్రికా ముఖంగా టీడీపీ నేతలు మిమ్మల్ని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగింది. పస లేని ఆరోపణలు చేసిన మీకు, సదరు సవాల్ ను స్వీకరించే దమ్ము లేదు అని పార్టీ నేతలు తెలిపారు. ఇప్పటికైనా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని, ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటారని నేతలు తెలిపారు. ఇప్పటికైనా ఇటీవల మీరు చేసిన అసత్య ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ప్రజలకు తెలియజేయాలని, లేదా మీరే ఒక వేదిక, తేదీ, సమయం నిర్ణయిస్తే, ఈ ఏడాది పాటు కూటమి ప్రభుత్వం అమలుపరచిన హామీలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకటించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని చేస్తున్న జగన్ మోసాలు – పేటలో వేస్తున్న రజినీ వేషాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు తెలియజేశారు. ఒక్కొక్క హామీ అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతరం పాటు పడే మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అలాంటి వ్యక్తులపై నిందారోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మిన చందాన ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు. బాబు షూరిటీ – మోసం గారంటీ పేరుతో గ్రామాల్లో మీరు అసత్య ప్రచారాలు చేస్తే, జగన్ మోసాలు-రజినీ వేషాలు పేరిట మేము కూడా కార్యక్రమం చేపట్టి మిమ్మల్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు హెచ్చరించారు. పత్రికా సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటి తదితరులు పాల్గొనడం జరిగింది.

## సేద్యానికి సాంకేతికత తోడైతే రాష్ట్ర వ్యవసాయరంగం ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తుంది. : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జూలై 23 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రాష్ట్ర వ్యవసాయరంగానికి ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త జవసత్వాలు అందించారు. గత పాలకుల్లా మోసపు వాగ్ధానాలతో రైతుల్ని వంచించకుండా కష్టకాలంలో వారికి అండగా నిలిచారు...నిలుస్తున్నారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు నష్టపోకూడదనే మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి. సకాలంలో కొనుగోళ్లు జరిగేలా చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించారు. ధరపతనమై దిగాలుపడిన మామిడి రైతులకు ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కేంద్రం : రాష్ట్రం చెరిసగం భారం భరించేలా టన్ను తోతాపురి రూ.11490కి కొనుగోలుచేసేలా కేంద్రాన్ని ఒప్పించారు. జ్యూస్ ఫ్యాక్టరీలు, వ్యాపారులతో నిత్యం కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నారు.

### పంటల వివరాలపై శాటిలైట్ సర్వే..

ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయరంగంలో సాంకేతికతను జొప్పించడం ద్వారా తక్కువ శ్రమ..ఖర్చుతో అధిక లాభాలు సాధించేలా రైతులకు మేలుజరిగేలా ముఖ్యమంత్రి కొత్త ఆలోచనలు చేయడం నిజంగా రాష్ట్ర రైతాంగం సంతోషించాల్సిన అంశం. మంగళవారం ముఖ్యమంత్రి వ్యవసాయశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు నూతన సంస్కరణల అమలు దిశగా కార్యాచరణ అమలుచేయాలని అధికారుల్ని ఆదేశించడం అభినందనీయం. పంటల వివరాలపై సమగ్ర శాటిలైట్ సర్వే చేపట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో సాగును కొత్తపుంతలు తొక్కించాలన్న చంద్రబాబు ఆలోచనలు అమలైతే రాష్ట్ర వ్యవసాయరంగం వినూత్నమార్పులతో వేగంగా వృద్ధి చెందుతుంది. డ్రోన్ వినియోగం.. ఏ.ఐ పరిజ్ఞానంతో పాటు.. శాటిలైట్ సర్వేతో గొప్ప ఫలితాలు సాధించవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు తగిన అవగాహన...శిక్షణ కల్పిస్తే సేద్యంలో గొప్ప ఫలితాలు సాధించవచ్చు.

### అర్హుడైన ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ సాయం

రాష్ట్రంలోని ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ ద్వారా లబ్ధి కలగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని రాష్ట్ర రైతాంగం హర్షిస్తుంది. పథకానికి అర్హులుగా ఇప్పటికే 47లక్షల పైచిలుకు రైతాంగాన్ని గుర్తించినట్టు అధికారులు చెప్పగా.. ఈ కేవైసీ.. ఈ %-% పంట ద్వారా అర్హులైన రైతుల్ని గుర్తించి, పథకం ప్రయోజనాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు రైతులకు మేలు చేస్తాయి. విత్తనాలు...ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో పాటు.. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన దిశగా, భూసర్వేలోని సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన కార్యాచరణ అమలుచేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో రైతులు ఎదుర్కొంటున్న సర్వే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రీన్ టాక్స్ రద్దు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గారి యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఘన సన్మానం



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 23 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఏరియా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారిశెట్టి రాధా, యూనియన్ ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం గ్రీన్ టాక్స్ రద్దు చేసిన సందర్భంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఘనంగా సత్కరించి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి రాధా, దవులూరి ఈశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టాక్స్ 12,000, గ్రీన్ టాక్స్ 24,000 వెరసి సంవత్సరానికి 36000 రూపాయలు టాక్స్ లు లారీ ఓనర్స్ కట్టలేక అనేక ఇబ్బందులకి గురి కావడమే కాకుండా లారీలను అమ్ముకున్న పరిస్థితులు ఉన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో విజయవాడలో రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై వి ఈశ్వరరావు లోకేష్ పాదయాత్రలో ఆయన కలిసి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ తగ్గించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే టాక్స్ రద్దు చేస్తామని తెలియజేయడం జరిగిందని అదేవిధంగా అనకాపల్లిలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను కలిసి గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని కోరడంతో ఆయన కూడా స్పందించి కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రీన్ టాక్స్ రద్దు చేసినందుకు హామీ ఇవ్వడం మాట తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తో కూటమి ప్రభుత్వంలో అధికారం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ రద్దు చేసిన సందర్భంగా కుటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి కృతజ్ఞతలు తెలియజేశామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, మారిశెట్టి గణేశ్వరరావు, తిరుమలరాజు మురళి రాజు, సుబ్బరాజు, సుంకర శ్రీనివాస రావు, బుజ్జి, సత్తిబాబు, పులి వెంకటరాజు, మణి రమణ, ప్రతాప్, శివ, హనుమాన్, దుర్గ, రాజేష్, జగ్గంపేట ఏరియా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యానం మీసాల వెంకన్నబాబు ఆలయం నిర్మిస్తున్నారు- తరువాత కూలగొడుతున్నారు ఎగ్జిక్యూటివ్ అధికారి ఆర్.జ్యోతి వెంకటేశ్వరరావు నిద్రపోతున్నాడా?



**యానం జూలై 23 (అఖండ భూమి న్యూస్):** 15వ శతాబ్దంలో రాజమహేంద్రవరం వాళుక్యరాజులు రాతి కట్టడంతో నిర్మించిన యానాం మీసాల- సద్దికూడు వెంకన్న ఆలయానికి ఎంతో ప్రసిద్ది చెందినదని చరిత్ర చెబుతోంది.. అటువంటి ఆలయాన్ని ఒక స్వార్థరాజకీయ నాయకుడు మల్లాడి కృష్ణారావు తన స్వార్ధానికి-దురహంకారానికి ఆ-ఆలయాన్ని మూలవిరాట్ తో సహా నేలమట్టం చేశాడని, స్వాతంత్ర్యానికి పూర్వం బాల్య-వివాహాలు చేయడంలో యానాం మీసాల వెంకన్న ఆలయం చాలాప్రసిద్ది చెందిందని,సంఘ సంస్కర్త రాజా రామమోహన్ రాయ్ అంకితభావంతో చేసిన కృషి కారణంగా అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం శారదాచట్టం(బాల్య వివాహాల నిరోధకం) అమలులోకి తెచ్చిందని, భారతదేశంలో యానాం ప్రాంతం ఫ్రెంచివారి ఆధీనంలో ఉన్నందున బాల్యవివాహాలు చేసేందుకు సమీపంలోని రాష్ట్ర ప్రజలు ఈ ఆలయానికి వచ్చేవారని,మద్రాస్- హైదరాబాద్ మరియు ఇతర సుదూర ప్రాంతాల ప్రజలు కూడా యానాంకు వచ్చేవారని, బాల్యవివాహాలు ఈ ఆలయంలో ప్రతీరోజూ సుమారు 100 ల్లో వివాహాలు జరిగేవని అందువల్ల యానాంను కళ్యాణపురమని పిలిచేవారని చరిత్ర చెబుతోందని, ఆ-కాలంనాటి సిల్పాలు ఈ ఆలయంలో ఉండేవని,అయితే నూతనంగా నిర్మిస్తున్న వెంకన్న ఆలయాన్ని ప్రజాధనంతో సుమారు కొన్ని కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుచున్నదని, అయితే గతకొన్ని రోజులుగా ఆలయ ప్రాంగణంలో నూతనముగా నిర్మించిన రాతికట్టడం కూల్చివేయడం జరుగుతున్నదని, ప్రజాధనంతో నూతనముగా కట్టిన రాతి కట్టడం కూల్చడానికి ఎవరు అనుమతి ఇచ్చారని, ప్రజాధనాన్ని ఇలా వృధాచేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకునేలా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని పలువురు తెలిపారు..మీసాల వెంకన్న ఆలయానికి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అథారిటీ అనుమతులు లేకుండా ఆలయం నిర్మిస్తున్నారని,ఈ ఆలయానికి సంబంధించిన డిటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్(డి.పి.ఆర్) ఎక్కడా లేదని మరియు తిరుమల తిరుపతి దేవస్థానం,పుదుచ్చేరి ప్రభుత్వం,ప్రజలు మీసాల వెంకన్న ఆలయానికి ఎంతెంత డబ్బులిచ్చారో ఆలయంవద్ద బోర్డు ఎక్కడా లేదని,ఆలయ ప్రాంగణంలో నూతనంగా రాతి కట్టడంతో నిర్మించిన కట్టడం గత 4 రోజులుగా ఎందుకు కూలగొడుతున్నారో తెలియడం లేదని, గుడికి సంబంధించి ఇన్ని అవకతవకలు జరుగుతున్నా ఎగ్జిక్యూటివ్ అధికారి ఆర్.జ్యోతి వెంకటేశ్వరరావు యానంలో ఉన్నాడా? నిద్రపోతున్నాడా? లేక మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు ఏది చెప్తే అది చేస్తున్నాడా?అని అనుమానం లేకపోలేదని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..

## దివ్యాంగులను ఆదుకుంటున్న విపిఆర్ ఫౌండేషన్

కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 200 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందించాం.

దివ్యాంగులకు అండగా వుండాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంకల్పం.

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 955 ట్రై సైకిళ్లు అందించాం.

దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.



**కోవూరు జూలై 23 (అఖండ భూమి న్యూస్):** విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణి చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు మాగుంట లే ఔట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు, కొడవలూరు, కోవూరు మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఆమె ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా వుండాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంకల్పమన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో దశల వారీగా 200 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణి చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇప్పటి వరకు 955 ట్రై సైకిళ్ళు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. నడవలేక నిరాశ నిస్పృహలో వున్న దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆమె వెల్లడించారు.

## పోక్సో చట్టం పై అవగాహన.




**జి.మాడుగుల, జూలై 23 (అఖండ భూమి న్యూస్):** బాలికలకు లైంగికంగా వేదింపులు గురైన నిర్భయంగా వన్ స్టాప్ సెంటర్ లో వచ్చి పిర్యాదు రూపంలో కానీ, వ్యక్తి గతంగా కానీ తెలయ జేయాలని వన్ స్టాప్ సెంటర్ కేసు వర్కర్ సంధ్య రాణి అన్నారు. బుధవారం మండలం లోని, బంధవీధి బాలికల పాఠశాలలో పోక్సో చట్టం పై, మహిళలు లైంగిక వేధింపులు గురైతే ఎలాంటి చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. మహిళలు గృహ హింసా కు గురైన, ఒంటరి మహిళలకు వేదింపులు గురైన వన్ స్టాప్ సెంటర్ ను సంప్రదించ వచ్చని తెలిపారు. పాడేరు లో జిల్లా ఆసుపత్రి లో మొదటి ఫ్లోర్ లో ఈ సెంటర్ ఉందని, వేదింపులకు గురైన మహిళలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు నేరమని, బాల్య వివాహాల వల్ల పుట్టే బిడ్డకు, తల్లికి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆమె తెలిపారు. ఎవరికైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559